


# విజయభాను





విశాఖపట్నం, బుధవారం 16-10-2019 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 31 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### అన్నదాతల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడానికే

# రైతు భరోసా

- రైతుకు భరోసా ఉంటేనే రాష్టానికి భరోసా
- నవంబర్ 15 వరకు రైతు భరోసా లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవచ్చు
- వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ మినహాయింపు
- ప్రతీ మండలంలో కోల్డ్ స్టోరేజ్‌ల ఏర్పాటు
- రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి





*రైతు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధిలో ప్రయాణిస్తున్నట్టు నేను నమ్ముతాను. రైతుకు భరోసా ఉంటేనే.. రాష్టానికి కూడా భరోసా ఉంటుంది. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావిస్తానని.. ఇచ్చిన హామీకి మరిన్ని మెరుగులు దిద్ది అమలు చేస్తున్నా. నాన్న గారి స్పూర్థితో రానున్న రోజుల్లో గొప్ప మార్పులు తీసుకొస్తా*

నెల్లూరు: అభివృద్ధి అంటే జీడీపీ లెక్కలు మాత్రమే కాదు.. రైతు కుటుంబం బాగుండడాన్నే అభివృద్ధిగా భావిస్తాను. రైతు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధిలో ప్రయాణిస్తున్నట్టు నేను నమ్ముతాను. రైతుకు భరోసా ఉంటేనే.. రాష్ట్రానికి కూడా భరోసా ఉంటుంది. నిన్నటి కన్నా ఈ రోజు మన పరిస్థితి మెరుగ్గా ఉంటేనే అభివృద్ధి చెందినట్లుఅని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ పథకాన్ని మంగళవారం నెల్లూరు సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సీఎం వైఎస్

తరువాయి 7లో..

# మిసైల్ మ్యాన్ కలాం

### ● కలాం ప్రజల రాష్ట్రపతి ● అబ్దుల్ కలాంకు మోదీ నివాళులు



న్యూఢిల్లీ : మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మన దేశానికి చేసిన సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. మిసైల్ మ్యాన్‌గా కలాం విశేషంగా సేవ చేశారని, ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని మోదీ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. కలాం 88వ జయంతి సందర్భంగా మోదీతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులర్పించారు. మోదీ మంగళవారం ఇచ్చిన ట్వీట్‌లో డాక్టర్ ఏ పీ జే అబ్దుల్ కలాంకు ఆయన జయంత్యుత్సవాల సందర్భంగా హృదయపూర్వక నివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. కలాం 21వ శతాబ్దంలో భారత దేశం ఏ విధంగా ఉండాలో కలలు కన్నారన్నారు. 21వ శతాబ్దపు భారత దేశం శక్తిమంతంగా ఉండాలని కలాం

తరువాయి 2లో..

# అర్హత ఉన్న ప్రతి రైతుకు భరోసా కల్పిస్తాం

**చోడవరంలో రైతు భరోసా ప్రారంభోత్సవం సభలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు**



చోడవరం : రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి రైతుకు ఆర్ధిక భరోసా కల్పించడమే సీఎం వై.యస్. జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు.

వార్త 8వ పేజీలో..

# సిరులిచ్చే తల్లి పైడితల్లి





విజయనగరం : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారు సిరిమాను సంబరాలు లక్షలాది భక్తుల నిరాజనాల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. సిరిమాను సంబరాల్లో కీలకమైన సిరిమాను రథయాత్ర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమం ఆధ్యాంతం రహదారికి ఇరువైపులా బారులుతీరిన భక్తజనం శ్రీపైడితల్లికి జేజేలు పలుకుతుండగా అమ్మవారి సిరిమాను రథం మూడు లాంతర్ల జంక్షన్‌లోని చదురుగుడి నుండి కోట వరకు మూడుసార్లు కలియతిరిగింది. సిరిమానును అధిరోహించిన పూజారి బంటుపల్లి వెంకటరావు భక్తుల నీరాజనాలను అందుకున్నారు. భక్తులందరికీ పూజారి అమ్మవారి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ ఏడాది చీకటి పడకుండానే సిరిమాను రథయాత్ర ముగిసింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికే సిరిమాను, రథ పీఠం అమ్మవారి గుడివద్దకు చేరుకుంది. మూడున్నర గంటలకే రథపీఠానికి సిరిమానుని అమర్చే ప్రక్రియ ముగిసింది. పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమాను చివరన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీఠంపై అధిష్టించారు. మూడున్నరకే యాత్రకు రథం సిద్ధమైనా అధికారులు ఎందుకనో జాప్యం చేశారు. 20 నిమిషాల చేపు కాలక్షేపం చేసిన అనంతరం 3.50 నిమిషాలకు సిరిమాను రథయాత్ర ప్రారంభమైంది. తెల్ల ఏనుగు, అంజలి రథం, జాలరి వల తరలిరాగా సిరిమాను రథయాత్ర ముందుకు కదిలింది. వేధపండితులు మంత్రోచ్ఛరణలు, సన్నాయి వాయిద్యాలు తోడురాగా భక్తుల జైజై ధ్వానాలతో ఆ ప్రాంతం

తరువాయి 2లో..





### పోలీసుల త్యాగానికి గుర్తుగా

# అమరవీరుల సంస్మరణ



విజయవాడ : పోలీసులపై ఉన్న అపోహలు తొలగిపోవడానికే 'విజిట్? పోలీస్ స్టేషన్' అనే కార్యక్రమం మొదలు

తరువాయి 2లో..

# వ్యవసాయం దండగ కాదు పండగ.. అని ముఖ్యమంత్రి నిరూపించారు

- రైతులేని రాజ్యమే లేదు
- ఆమదాలవలసలో రైతు భరోసా కార్యక్రమం ప్రారంభం
- రైతు భరోసా పథకం ద్వారా రూ.207 కోట్లు పంపిణీ
- శాసన సభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం: జిల్లాలో రైతుభరోసా కార్యక్రమం ఆముదాలవలస జూనియర్ కాళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్, జాయింట్ కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు హజరైనారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దివంగత ముఖ్య మంత్రి వై.యస్. రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ఈరోజుల్లో రైతు పండగ జరుగుతోందని, వ్యవసాయం దండగ కాదు పండగ అని ముఖ్యమంత్రి నిరూపితం చేస్తున్నారని అన్నారు. భూమి మీద పుట్టిన ప్రతి వ్యక్తికి వ్యవసాయంతోను రైతుతోను సంబంధం ఉందని, నిరుపేద నుండి కోటీశ్వరుడు వరకు వ్యవసాయంతో ప్రత్యేకంగా, పరోక్షంగా అనుబందము ఉంటుందని ఆయన తెలిపారు. ఉద్యోగులు తమకు జీతాలు చెల్లించక పోతే ధర్నాలు, సమ్మెలు చేస్తారు లేదా వేరే సంస్థలకు వెళతారని, అదే పని రైతన్నలు చేస్తే ప్రపంచమే ఆకలితో అలమటిస్తుందన్నారు. రైతన్నను ఆదుకోవాలని అందుకే ప్రభుత్వం రైతన్నలను ఆదుకొనుటకు రూ.4 వేల కోట్లు, ధరల స్థిరీకరణకు రూ.3

తరువాయి 2లో..




# చోడవరం ఉషోదయ కళాశాలలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**- మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి**
**- జీవితంలో లక్ష్యంలేనివాడు పేదవానితో సమానం**
**- ఏయూ వైస్ ఛాన్సలర్ - పి.వి.జి.డి.ప్రసాద్‌రెడ్డి**



భౌతిక శాస్త్రం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏ.యు వి.సి పి.వి.జి.డి, ప్రసాద్‌రెడ్డి

చోడవరం : పట్టణంలోని ఉషోదయ విద్యాసంస్థలలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కళాశాలల ఛైర్మన్ జె.రమణాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆంధ్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యమని చాలా మంది తమనితాము తక్కువ చేసుకుంటారని, ఒకప్పుడు మారు మూల పల్లెటూళ్ళ నుంచి వెళ్ళిన వారు నేడు ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నవారు ఎందరో ఉన్నారని వారి జీవితాలనే మార్గదర్శకంగా, స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు ప్రముఖ సైకాలజిస్ట్ ముత్యాల బాలాజీ మాట్లాడుతూ ఫైల్యూర్స్ నుంచే సక్సెస్ ప్రారంభమవుతుందని, ఏది వెంటనే రాదని, లక్ష్యం ఏర్పరచు కున్నప్పుడు దానిని సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. సమయపాలన, లక్ష్యం, కృషి, పట్టుదల ఉన్ననాడు గెలుపు ప్రతి ఒక్కరికీ సాధ్యమే నని, ఏ పని మొదలు పెట్టినా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ, భవిష్యత్తు తరాలకు మంచి మార్గదర్శనం చూపాల్సిన బాధ్యత యువతరానికి ఉందన్నారు. అనంతరం కళాశాల భౌతిక శాస్త్రం అధ్యాపకులు రూపొందించిన పుస్తకాన్ని వి.సి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే కలాం జయంతి సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కృష్ణ కుమారి, ఉషోదయ విద్యా సంస్థల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అప్పలనాయుడు బాష్కరరావు, స్వామి, ఎస్.వి.వాసు, ఎస్ఎన్.నాయుడు, బి.ప్రసాద్, అప్పారావు, రామారావు, కుమార్, రఘు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### వ్యవసాయం దండగ కాదు పండగ.. అని ముఖ్యమంత్రి నిరూపించారు

కోట్లు బడ్జెట్ లోనే కేటాయింపులు చేసిందని తెలిపారు. రైతన్న గొప్ప శాస్త్రవేత్త. ఎప్పుడు దున్నాలి, ఎప్పుడు విత్తనాలు వేయాలో తెలిసిన వ్యక్తి రైతు అని అన్నారు. వ్యవసాయం చేసి పండించే వారు తగ్గుతున్నారు, తినే వారు పెరుగుతున్నారని తెలిపారు. అందువలన ఆహార కొరత, ఆహారం కల్తీ జరుగుతుందని, ఇవే పరిస్థితులు కొనసాగితే తరువాతి తరాలకు మనమిచ్చే ఆస్తులు వారి వైద్య ఖర్చులకే సరిపోదని తెలిపారు. భూమి సాగు విస్తీర్ణం తగ్గుతుందని, భూమిని పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారని, భవనాలు పెరుగుతున్నాయని, రానున్న రోజుల్లో వ్యవసాయం చరిత్రలోనే నిలిచిపోయే పరిస్థితి వస్తుందని స్పీకరు తెలిపారు.

రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై. యస్.ఆర్. ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతులకు అండగా ఉన్నారని తెలిపారు. రాష్టంలో 63 శాతం పైగా జనాభా వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారని, వ్యవసాయాన్ని ఆదుకుంటేనే జనాభాకు అండగా ఉండగలమని తెలిపారు. ప్రజా సంక్షేమ పధకాలు అమలులో ముఖ్యమంత్రి జగన్ కు జగనే సాటి అని, ప్రజల మనోభావాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేస్తున్నారని తెలిపారు. నాలుగు నెలల్లో 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దని ఆయన తెలిపారు. రూ.3 వేల కోట్లతో రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక నిధి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి కృష్ణదాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు బి.జి.వి.ప్రసాద్, డిఆర్డీఏ పిడి ఏ.కళ్యాణచక్రవర్తి, వ్యవసాయ అధికారులు కె. శ్రీధర్, ఆర్.రవి ప్రకాష్, ఏపిఎంఐపి పిడి ఏవిఎస్విజమదగ్ని, మునిసిపల్ కమిషనర్ సుధాసాగర్, డిఆర్డీఏ డిపిఎం రామ్మోహన రావు, తమ్మినేని చిరంజీవి నాగ్, తదితర అధికార అనధికారులు పాల్గొన్నారు.

### మిసైల్ మ్యాన్ కలాం

కలలు కన్నారన్నారు. కలలు కనడమే కాకుండా ఆ లక్ష్య సాధనకు అసాధారణ కృషి చేశారన్నారు. ఆయన ఆదర్శప్రాయంగా జీవించారని, ఆయన జీవితం మన దేశ ప్రజలను నిరంతరం ప్రేరేపిస్తుందని చెప్పారు. భారత దేశం కలాంకు గౌరవ వందనం చేస్తోందని చెప్పారు. ఈ ట్వీట్‌కు ఓ వీడియోను జత చేశారు. కలాం సాధించిన విజయాల గురించి ఈ వీడియో వివరిస్తోంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇచ్చిన ట్వీట్‌లో కలాం భారతీయుల మనసులు, హృదయాల్లో కలకాలం నిలిచి ఉంటారని పేర్కొన్నారు. కలాం ప్రజల రాష్ట్రపతి అని ప్రశంసించారు. అవుల్ పకిర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం 1931 అక్టోబరు 15న జన్మించారు. తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించిన కలాం భారత దేశ క్షిపణి ప్రాజెక్టుల అభివృద్ధికి విశేష సేవలందించారు. అందుకే ఆయనను మిసైల్ మ్యాన్ అని పిలుస్తారు. 2002లో రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన కలాం అందరికీ మిత్రుడిగా వ్యవహరించారు. అందుకే ప్రజల రాష్ట్రపతిగా ప్రశంసలు అందుకుంటున్నారు.

### పోలీసుల త్యాగానికి గుర్తుగా అమరవీరుల సంస్మరణ

పెడుతున్నామని డీజీపీ గౌతమ్ సవాంగ్ పేర్కొన్నారు. మంగళవారం నుంచి వారం రోజుల పాటు పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. అసలు పోలీసులు అంటే ఏమిటీ, వారి విధి నిర్వహణ ఎలా ఉంటుంది అనేది అందరూ తెలుసుకోవాలని సూచించారు. ఈ వారోత్సవాల్లో మొదటి రోజు- పిల్లలకు పెయింటింగ్, కార్టూన్ పోటీలు.. రెండవరోజు- పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయనున్నామని డీజీపీ గౌతమ్ సవాంగ్ పేర్కొన్నారు. మూడో రోజు- పోలీసు కుటుంబాల పిల్లలకు వికాస కార్యక్రమాలు.. నాల్గవ రోజు- విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి మార్తన్, పోలీసు విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. అయిదవరోజు విద్యాసంస్థల్లో శాంతి భద్రతలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని, ఆరవ రోజు- మెడికల్‌క్యాంపు, అమరవీరుల కుటుంబాలతో కలయిక ఏర్పాటు చేయనునట్లు తెలిపారు. ఇక చివరగా ఏడో రోజున ఏఆర్ గ్రౌండ్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వస్తున్న ఆరోపణలు నిజం కావని, కేసు విచారణ సమర్థవంతంగా సాగుతుందని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు మాట్లాడే మాటలు తాము పట్టించుకోమని, పోలీస్ వాళ్ళు తామ పని తాము చేసుకుంటు పోతారని అన్నారు. రాష్టంలో నక్సలైట్ల ప్రభావం తగ్గిందని, ప్రజలు మీద కూడా వీరి ప్రభావం చాలా మేరకు తగ్గిందని తెలిపారు. ప్రజాస్వమ్యం ద్వారా మాత్రమే మార్పు వస్తుందని, హింస ద్వారా ప్రజాస్వామ్యం రాదని పేర్కొన్నారు. మావోయిస్ట్ అరుణ పోలీసుల దగ్గర ఉన్నారనే అసత్య ప్రచారం చేస్తున్నారని, పోలీస్ అదుపులో ఏ మావోయిస్టు లేరని డీజీపీ స్పష్టం చేశారు.

### సిరులిచ్చే తల్లి పైడితల్లి

మార్మోగింది. సాయంత్రం 5.15 నిమిషాలకు మూడవ రథయాత్ర పూర్తయింది. ఎప్పటిలాగే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలం నుండి మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యేలు కోలగట్ల వీరభద్రస్వామి, బొత్స అప్పలనర్సయ్య తదితర ప్రజాప్రతినిధులు సిరిమాను రథయాత్రను తిలకించారు. మరోవైపు కోట బురుజుపై రాజవంశీకులు, న్యాయాధికారులు ఆశీనులై అమ్మవారి రథయాత్రను వీక్షించారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు :

కాగా ఉదయం మంత్రి బొత్స సత్యనారాయణ సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తదితర ప్రజా ప్రతినిధులు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ తదితర అధికారులు అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. జిల్లా పాలన యంత్రాంగం యావత్తు అమ్మవారి సిరిమాను సంబరాలకు అంకితమైంది. జిల్లా రెవిన్యూ అధికారితో సహా పలువురు అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ సిరిమాను రథం కదిలేవరకు వెన్నంటే ఉన్నారు.

స్వచ్ఛంద సేవలు :

కాగా అమ్మవారి సిరిమాను సంబరాన్ని తిలకించేందుకు ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చిన భక్తజనానికి స్వచ్ఛంద సేవా సంస్థలు ఉచితరీతన సేవలను అందించాయి. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు తీర్థప్రసాదాలు పంచాయి. పులిహోరా, దద్దోజనం, భోజన వసతిని కల్పించాయి. మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశాయి. ఏమీ ఆశించకుండా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమ పరిధిలో భక్తులకు సేవలు అందించి అందరి మన్ననలను పొందాయి.

# నల్లత్రాచు నాగు హతం



దేవరాపల్లి : మండలంలోని రైవాడ పంచాయతీ శివారు సంభవానిపాలెం గ్రామ సమీపంలో మంగళవారం 13 అడుగుల నల్ల త్రాచు నాగుని గ్రామస్తులు హతమార్చారు. అందరూ చూస్తుండగానే నాగు పాము సమీప ఇళ్ళలోకి వస్తుండగా గ్రామస్తులు భారీ కర్లతో అక్కడికక్కడే చంపి, గ్రామ పొలిమేరలో పూడ్చి పెట్టారు. ఈ పాముని చుసిన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.

# గిరిజనులకు వ్యతిరేకంగా *అటవీ హక్కుల చట్టం విరమించుకోవాలి*

**- కిల్లో సురేంద్ర**



అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం, హుకుంపేట, సీపీఎం, సీపీఐ వామపక్షాలు పిలుపుమేరకు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా మరియు గిరిజనులకు వ్యతిరేకంగా నూతన అటవీ విధానం తెచ్చి గిరిజనులకు అడవినుండి హక్కులేకుండా చేయాలని చట్టం తెస్తుంది. ఈవిధానాలకు వ్యతిరేకంగా మంగళవారం హుకుంపేట సిపిఎం మండలకమిటి ఆధ్వర్యంలో హుకుంపేట మెయిన్ రోడ్ లో ర్యాలీ చేస్తూ రాస్తారోకో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కిల్లోసురేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెస్తున్న నూతన అటవీ విధానాన్ని రద్దు చేసి పొడుభూమి సాగుచేస్తున్న గిరిజను లందరికి పట్టాలు ఇవ్వాలి. కనిస వేతనం 21 వేలు కార్మికులకు ఇవ్వాలి,నిరుద్యోగులకు నిరుద్యోగ భ ృతి చెల్లించాలి. ప్రభుత్వరంగ సంస్థలైన రైల్వే,బ్యాంక్స్,ఎయిర్ ఇండియా సంస్థలను ప్రైవేటు కరించవద్దని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. ఉపాధి హామీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏడాదికి 200 రోజులు పనికల్పించాలని.కేంద్రం అన్నిరకాల పింఛన్స్ అయిన వృద్ధాప్య, వితంతు తదితర పెన్షన్స్ 3 వేలు పెంచాలని డిమాండ్చెయ్యడమైనది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు. వి.లక్ష్మన్. కె.కొండలరావు. కె.కృష్ణారావు. కె.రమణ మూర్తి. కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# టైటాస్‌కు మెజెస్టిక్ గ్రాండ్ అచీవర్స్ అవార్డు ప్రదానం



దేవరాపల్లి : హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, బాల్స్ బ్రిడ్జి యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన 26వ జాతీయ మానవ హక్కుల స్థాపన దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన రెవ. బిషప్ జి. టైటాస్‌కు మెజెస్టిక్ గ్రాండ్ అచీవర్స్ అవార్డు లభించింది. ఫౌండేషన్ రోజున కొంతమందిని ప్రత్యేకంగా సమాజంలో పలు సంక్షేమ కార్యక్రమాలు పలు సేవా కార్యక్రమాలు అనేకమంది పేదలకు ఆదరించిన సేవను గుర్తించిన సంస్థ వారు మెజిస్టిక్ గ్రాండ్ అచీవర్స్ అవార్డ్సబి 2019ను టైటాస్ కు అందించి సత్కరించారు. ఈ ప్రత్యేకమైన కార్యక్రమానికి భారతదేశ పేరును ప్రపంచ వ్యాప్తంగా కీర్తింప జేసిన ఒలింపిక్ ప్రపంచ చాంపియన్ వెయిట్ లిఫ్టర్ మన తెలుగు బిడ్డ అర్జున అవార్డు గ్రహీత పద్మశ్రీ డా. కరణం మల్లేశ్వరి, గౌరవ న్యాయమూర్తి ఆర్. మాధవ రావు, ప్రముఖ న్యాయవాది సుప్రీం కోర్ట్ అడ్వకేట్ డాక్టర్ జి వి ఆర్ ఎస్ ఎస్ వరప్రసాద్, యు నేషనల్ ఛైర్మన్ టి.ప్రసన్నకుమార్ చేతుల మీదుగా రెవ బిషప్ జి. టైటాస్ ఈ అవార్డు అందుకోవడం జరిగింది. ఈయన చేసిన నా పలు సంక్షేమ కార్యక్రమాలు అనేకమైన మెడికల్ క్యాంపు అన్ని వర్గాల వారికి సేవా కార్యక్రమాలు అందిస్తూ మైనార్టీస్, గిరిజన ప్రాంతాలలో ఆయన చేసిన సేవలను గుర్తించి, పలు విభాగాలలో అనేక మైన సంక్షేమ కార్య క్రమాలను దృష్టిలో పెట్టు కొని మెజెస్టిక్ గ్రాండ్ అచీవర్స్ అవార్డును దక్కించుకున్న ఈయనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేకమంది అన్ని వర్గాల వారు క్రైస్తవ సోదరులు అనేక మంది శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిషప్ టైటాస్ మాట్లాడుతూ ఈ అవార్డు పద్మశ్రీ ప్రపంచ ఛాంపియన్ కరణం మల్లేశ్వరి చేతుల మీదుగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డులను వరించడం నాపై బాధ్యత పెంచిందని, ఈ భారతదేశం కు ఇంకా ఎన్నో సేవలు చేయాలని ఈ అవార్డు నాకు గుర్తు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా టైటాస్ ను ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావులతో పాటు పలు సంఘాల నాయకులు కాటపల్లి అప్పారావు, మచ్చ రామారావు, మల్లేటి బుజ్జి, సియోన్ ప్రార్ధన మందిరం సభ్యులు, నిస్సి పాస్టర్లు, కేవీ రమణ, వి.నాగ రాజు తదితరులు అభినందనలు తెలిపారు.

# అచ్యుతాపురంలో పండగలా వైఎస్ఆర్ రైతు భరోసా పథకం



రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు

అచ్యుతాపురం : వైఎస్ఆర్ రైతు భరోసా పథకాన్ని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణ మూర్తిరాజు (కన్నబాబురాజు) మంగళవారం మండల కేంద్రమైన అచ్యుతాపురం లో ఘనంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ యు సుకుమార వర్మ (తేజ), నాయకులు ఆడారి ఆనందకుమార్, ఉన్నత అధికారులతో పాటు...

మండల వైసీపీ నాయ కులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అందని వారికి అనుమానాలు తీర్చండి

**రైతులను ఉద్దేశించి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్**



నర్సీపట్నం : అన్నదాత కళ్ళల్లో ఆనందాన్ని చూడటమే ప్రభుత్వ లక్ష్యం.... శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్న దాత కళ్ళల్లో ఆనందాన్ని చూడటమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకోవడం జరుగుతుందని పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. మంగళవారం పెద్ద బొడ్డేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన వైయస్సార్ రైతు భరోసా -పీఎం కిసాన్ పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ శాఖల ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను, ట్రాక్టర్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శాసన సభ్యులు మాట్లాడుతూ వైయస్సార్ లబ్ధి పొందుతున్న రైతు సోదరులందరికీ, గ్రామ సచివాలయాలకు నియమితులైన ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.

# చంద్రంపాలెం పాఠశాలలో పోలీసు అమరవీరుల వారోత్సవాలు



మధురవాడః మహా విశాఖ నాలుగో వార్డు పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు, ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ ఆర్కె మీనా పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తమవిధి నిర్వహణలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, విఐపి బందోబస్తులో తీసుకొనే జాగ్రత్తలు, దర్యాప్తులో ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి కేసులను పరిష్కరించడం మొదలైనవి స్కూల్ విద్యార్థులకు తెలిపారు. వీఐపీ బందోబస్తు సమయంలో మెటల్ డిటెక్టర్ తో వాహనాల్ని, ప్రాంగణాన్ని తనిఖీ చేసే పద్ధతులను తెలియజేశారు. బాంబు డిస్పోజల్ చేసే సమయంలో బాంబు సూట్ వేసుకొని ఎలా నిర్వీర్యం చేస్తారో తెలియజేశారు. నార్త్ ఏ సి పి రవి శంకర్ రెడ్డి, హెడ్మాస్టర్ రాజబాబు, స్కూల్ కమిటీ అధ్యక్షుడు మరిపిల్ల శ్రీనివాసు, వైస్ ఛైర్మన్ వరలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు పిల్ల సూరిబాబు, శంకర్, పోలినాయుడు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఉదయం పీఎం పాలెం పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలను విద్యార్థులకు నమూనా రూపంలో వివరిస్తూ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు పాల్గొన్న విద్యార్థులకు పోలీసు స్టేషన్లపై పోలీస్ వ్యవస్థ పై అవగాహన కల్పించారు ప్రమాదాలు, ఎటువంటి అనుమతి లేకుండా మారణాయుధాలు వినియోగించడం, చట్టాలపై అవగాహన కల్పించారు, మారణాయుధాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని అటువంటి వాటిని వినియోగించే వారు అనుమతి లేకుండా వినియోగిం చకూడదు అని తెలిపారు.

# అంగన్‌వాడీలకు తక్షణమే పాల సరఫరా చేయండి

***సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం***



విశాఖపట్నం: ఈ మధ్యకాలంలో జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిలిచిపోయిన పాల సరఫరా వల్ల జిల్లాలోని ఆరేళ్ళలోపు చిన్నారులు 1.85 లక్షల మంది, 53వేల మంది బాలింతలు, గర్భిణీలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం అన్నారు. పాలు, బాల సంజీవిని నిలిచిపోయిన విషయాన్ని తెలుసుకునేందుకు ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా, నగర కమిటీల సభ్యులు మంగళవారం జిల్లాలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి బాలింతలు, గర్భిణీలు, బాలల నుండి అభిప్రాయ సేకరణ జరిపారు. అనంతరం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం మాట్లాడుతూ బలహీనంగా ఉన్న బాలల్లోను, రక్తసమస్యను అధిగమించేందుకు గర్భిణీలు, బాలింతలకు నిత్యం పాలు అందిస్తేనే చక్కని ఆరోగ్యవంతమైన బాలల సమాజం స్థాపించవచ్చన్నారు. ప్రతీ 3,4 నెలలకోమారు పాలు సరఫరా ఆగిపోవడం, వారాల కొద్ది వాటిని సరఫరా చేసేందుకు కాంట్రాక్టర్లుగాని, అధికారులు గాని ప్రణాళికాయుతమైన కార్యాచరణ లేకపోవడం వల్ల ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# ఐజిబిసి ఉత్తమ విభాగంగా గీతం ఆర్కిటెక్చర్ స్కూల్

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న డైరెక్టర్



సాగర్‌నగర్‌: దేశంలో హరిత కట్టడాలను ప్రోత్సహించడానికి ఏర్పాటయిన ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) కు అనుబంధంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఏర్పాటయిన ఐజిబిసి విద్యార్థి విభాగం అత్యుత్తమ విభాగంగా జాతీయ స్థాయి అవార్డును అందుకుంది. ఐజిబిసి తరపున గీతం విభాగం పలు కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు హరిత కట్టడాలను ధృవీకరించే అధికారిక అర్హత సాధించడంలో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఫ్యాకల్టీ సభ్యులు ముందంజలో ఉన్నారు. కాగా ఇటీవల భారత పరిశ్రమల సమాఖ్య, ఐజిబిసి సంయుక్తంగా నిర్వహించిన 17వ గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్‌లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ తరపున డైరెక్టర్ ప్రొఫెసర్ కె.మోహన్ ఐజిబిసి అవార్డును స్వీకరించారు. గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్‌లో భాగంగా నిర్వహించిన పోటీలలో సహితం గీతం విద్యార్థులు ఎమ్. ప్రియాంక, జి.సాయి వశిష్ఠ, వి.నృతి హేమలత, ఎన్. విన్నకోట ప్రథమ బహుమతి అందుకున్నారని, ద్వితీయ స్థానంలో ఆర్. సాయిరామ్, డి.సాయి భార్గవ నాయుడు, నిలిచారని, మూడవ స్థానంలో జి. సాయి వెంకట, బి. రస్మిక, డి.శ్రీ సాయి నవ్య, మళ్ళ సూర్య కిరణ్ బహుమతులు అందుకున్నారని డైరెక్టర్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఒకే విద్యా సంస్థ మొదటి మూడు స్థానాలలో నిలవడం, బహుమతులు అందుకోవడం ద్వారా గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌కు " ఐజిబిసి బెస్ట్ స్టూడెంట్ చాప్టర్" అవార్డు లభించిందన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయం

- విశాఖలో 25 వేల చదరపు మీటర్ల జాతీయ పతాకం ప్రదర్శన
- ముఖ్యఅతిథిగా హాజరైన యం.పి. ఎం.వి.వి. సత్యనారాయణ
- వేలాదిగా విద్యార్థుల హాజరు




విశాఖపట్నం : మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని విశాఖ పార్లమెంటుసభ్యుడు ఎం.వి.వి. సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఇక్కడ సెంట్రల్ పార్క్ వద్ద స్టూడెంట్స్ యూనైటెడ్ నెట్‌వర్క్ సంస్థ ఆధ్వర్యంలో కలాం జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన యం.పి. ఎం.వి.వి. మాట్లాడుతూ రాష్ట్రపతిగా కలాం ఈ దేశానికి అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రధానంగా యువత, విద్యార్థులు కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉన్నత విద్యాభ్యాసంతో అపారమైన ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కలాం ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కలాం ఆఖరి నిమిషం వరకు ఈ దేశానికి ఏదోఒకటి చేయాలనే సంకల్పం తోనే ముందుకు సాగేవారన్నారు. పిల్లలు, విద్యార్థుల పట్ల ఆయన ఆలోచనలు సాగేవన్నారు. విద్యా వేత్తగా, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఈ దేశానికి కలాం అందించిన సేవలు అభినందనీయమన్నారు. భవిష్యత్ తరాలకు కలాం జీవితం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. సంస్థ అధ్యక్షుడు బసవ కృష్ణమూర్తి మాట్లాడుతూ విశాఖలో రెండు కలాం విగ్రహాలు ఏర్పాటు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ప్రతిఏటా క్రమం తప్పకుండా తమ సంస్థ కలాం జయంతి వేడుకలను నిర్వహిస్తూ వస్తుందన్నారు. ఈ ఏడాది వివిధ కళాశాలలు, యూనివర్శిటీల విద్యార్థుల సహకారంతో 25 వేలు చదరపు మీటర్ల జాతీయ త్రివర్ణ పతాకాన్ని నగరమంతా ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి కృష్ణమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షులు సుంకరి రమణమూర్తి, స్టూడెంట్ యూనైటెడ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**అద్దెకు వాహనము**

టెండరు నెం. WSD_VSKP_MUV_2019-20_001

పని పేరు: WSD/విశాఖపట్నం యొక్క రైల్వే స్టోర్స్/డిపార్టుమెంటల్ వారి వాడకం యొక్క క్యారేజ్ కొరకు ఒకటి (01) నెంబర్లు మల్టీ యుటిలిటి వాహనము (నాన్ ఏసి) డ్రైవరు, ఇంధనం (డీజిల్ ఆయిల్), లూబ్రికెంట్స్ వగైరాతోపాటు మహీంద్రా క్యాంపర్ మోడల్ లేదా అటువంటిది 36 నెలలు కాలంనకు అద్దెకు సరఫరా చేయుట.

ప్రకటిత విలువ: ₹9,48,442.80, బయానా: ₹ 19,000.00, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360.00, పని పూర్తి చేయు కాలం: 36 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 21.10.2019.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 04.11.2019న 1500 గంటలకు.

మాన్యువల్ ఆఫర్లు ఈ టెండరుకు అనుమతించబడవు. మరియు ఏవైనా అట్టి మాన్యువల్ ఆఫర్లు అందినచో తిరస్కరించబడతాయి.

ఇ-టెండరు డాక్యుమెంట్లుతోపాటు పూర్తి సమాచారం లభించు http://www.ireps.gov.in

సీనియర్ మెటీరియల్స్ మేనేజర్, విశాఖపట్నం

PR-432/K/19-20




కీర్తిశేషులు బలిరెడ్డి సత్యరావు సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ , వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉమారెడ్డి, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

## విశాఖపట్నం-యస్వంతపూర్ తత్కాల్ బై వీక్లీ ప్రత్యేక రైలుని పునరుద్ధరించాలి

### డీఆర్ఎం ని కోరిన విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



విశాఖపట్నం : నూరుశాతం ఆక్యూపెన్సీ ఉన్న విశాఖపట్నం - యస్వంతపూర్ తత్కాల్ బై వీక్లీ ప్రత్యేకరైలుని తిరిగి పట్టాలెక్కించాలని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ గారు కోరారు. ఈ మేరకు డీ ఆర్ ఎం శ్రీవాస్తవకి ఓ లేఖను పంపారు.

అందులో ప్రముఖంగా పలు విషయాలను ఆయన ప్రస్తావించారు. 06579 /06580 నెంబర్లతో నడిచే ఈ రైలు ని రెండేళ్లకు పైబడి నడిపి ,గత ఏడాది నవంబర్ లో అకస్మాత్తుగా ఆపివేశారని అందులో పేర్కొన్నారు.వీలైనంత త్వరగా ప్రయాణికుల అవసరాలను తీర్చేట్టు ఈ రైల్ ని అందుబాటులోకి తేవాలని డీ ఆర్ ఎం ని కోరారు.

# స్థానిక కళాకారులను ప్రోత్సహించాలి

## మంత్రి ముత్తంశెట్టికి వినతిపత్రం అందజేసిన వికసం ప్రతినిధులు



విశాఖ సిటీః స్థానిక కళాకారుల సంక్షేమానికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును విశాఖ కళా సంఘాల సంక్షేమ సంఘం (వికసం) ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు నేతృత్వంలో సీతమ్మధారలోని మంత్రి నివాసంలో వినతిపత్రం అందజేశారు. సంగీతం, సాహిత్యం, నృత్యం, గానం, నాటకం, చిత్రలేఖనం వంటి కళాకారులు ఎంతోమంది ఉన్నప్పటికీ ప్రభుత్వ కార్యక్రమాల్లో పలు ప్రాంతాల్లోనుంచి స్థానికేతురులకు అవకాశాలు ఇస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. త్వరలో జరగనున్న "విశాఖ ఉత్సవ్" లో స్థానిక కళాకారులకు పెద్దపీట వేయాలని, పేద కళాకారులకు పక్కాగృహాలు మంజూరు చేయాలని, హైదరాబాద్ "రవీంద్రభారతి లాంటి ఆడిటోరియం" నిర్మించి కళాకారులకు ఇవ్వాలని, కళాకారుల కుటుంబాలకు "హెల్త్ కార్డులు" ఇప్పించాలని, కళాకారులందరికీ "ప్రభుత్వ గుర్తింపు కార్డులు" ఇవ్వాలని, 50 ఏళ్లు దాటిన కళాకారుల ఆర్థిక స్థితిని గుర్తించి నెలకు 10 వేలు చొప్పున "పింఛన్ మంజూరు" చేయాలని, కళాకారుల పిల్లలకు "కార్పొరేట్ స్కూళ్లల్లో 50 శాతం ఫీజు మినహాయింపు" చేయాలని, తక్షణమే "జిల్లా సాంస్కృతిక మండలి నియమించి" స్థానిక కళాకారులకు స్థానం కల్పించాలని, "ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లో" స్థానిక కళాకారులకు ప్రోత్సహించి అవకాశాలు కల్పించాలని ఎనిమిది డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్‌లో వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఉత్సవాల్లో స్థానికులకే స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వికసం ఉపాధ్యక్షులు కన్నం వెంకటరమణారావు, కోశాధికారి ఎం.ఎస్.మాధవ్, ముఖ్య సలహాదారు జె.ఎం.ఆర్. నెహ్రూ, వివిధ కళాసంఘాల ప్రతినిధులు మేడ మస్తాన్ రెడ్డి, హేమ, రవితేజ, శివజ్యోతి, త్రిపుర సుందరి, లలిత, కె.ఎస్.ప్రకాష్, బి.రమాదేవి, పాక మంగతాయారు, పి.కనక సత్యన్నారాయణ, వై.కె.రాజు, ఎ.లక్ష్మిరెడ్డి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి, సాంకేతికతలో పరస్పర సహకారం

- ఆదివాసీ, మత్స్యకారుల జీవనం మెరుగుకు సంయుక్తంగా పనిచేద్దాం
- సింగపూర్ పరిశ్రమలతో అవసరమైన శిక్షణ కల్పించాలి
- సింగపూర్ బిజినెన్ ఫెడరేషన్ సభ్యులతో వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: రాష్ట్రంలో యువతకు అవసరమైన నైపుణ్యాలు వృద్ధిచేయడానికి అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ సభ్యులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కోరారు. మంగళవారం ఉదయం ఏయూ సందర్శనకు విచ్చేసిన సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ డైరెక్టర్ టియో చై హువే నేతృత్వంలోని ఫెడరేషన్ సభ్యులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో విభిన్న రంగాలకు సమిష్టిగా మేలు చేసే విధంగా కలసి పనిచేయాలని సింగపూర్ ప్రతినిధులను ఆహ్వానించారు.

ఏయూకు చెందిన విద్యార్థులకు సింగపూర్‌లో ఇంటర్న్‌షిప్‌లు కల్పించడం, జెనిటిక్ ఇంజనీరింగ్, మెకట్రానిక్స్‌లో పరిశోధనల్లో సంయుక్తంగా కోర్సుల నిర్వహణ జరపాలని సూచించారు. సింగపూర్ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న నిపుణులైన ఆచార్యులను ఏయూలో విశిష్ట ఆచార్యులుగా ఆహ్వానిస్తున్నామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షించిన విధంగా ఆదివాసీలు, మత్స్యకారుల జీవనాన్ని మెరుగు పరచే దిశగా ఏయూ పనిచేస్తుందన్నారు.

అనంతరం సింగపూర్ ప్రతినిధి బృంధం సభ్యులు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సమక్షంలో వర్సిటీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సీమెన్స్ కేంద్రం కన్వీనర్ ఆచార్య పి.మల్లికార్జున రావు కేంద్రం నిర్వహణ విధానాన్ని సింగపూర్ బృందానికి వివరించారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, జి.సత్యనారాయణ,ఏపి ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అడిషనల్ డైరెక్టర్‌లు చరిత్ కొండ, అపర్ణ భూమి, సింగపూర్ ప్రతినిధి బృంధం సభ్యులు మార్టిన్ యూవాన్, కుచ్ జి ఇయాన్, టియో చి హువే, విలారి టియో, ఎస్తర్ టాన్, ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు ఏపి-ఎస్-ఎస్‌డిసి-సీమెన్స్ కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ ఏ.రవికుమార్, ఆచార్య షీబా రాణి, సింహాచలం, ఆచార్య కూడ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సింగపూర్ ప్రతినిధి బృందం ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగం, ఏయూ చిత్రకళా విభాగాలను సందర్శించారు.

# కాలేయ మార్పిడి శస్త్రచికిత్సకు ఎల్ఓసి అందజేత

## యంపి ఎంవివి సత్యనారాయణ



ఎంవిపి కాలనీః కాలేయ మార్పిడికి సంబంధించి రూ.మూడు లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాన్ని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఎంవీపీ డబల్ రోడ్ పార్టీ ఆఫీస్‌లో అందజేశారు. ప్రధానమంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్‌లో భాగంగా మంజూరైన ఈ మొత్తాన్ని లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) రూపంలో, అక్కయ్యపాలెం, శ్రీనివాస్‌నగర్‌కు చెందిన గుంటుబోయిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు పరిహారంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ తన పార్లమెంట్ పరిధిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతీ ఒక్కరికీ తాను బాసటగా నిలుస్తానన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేసారు.

# వివేకానందలో కలాం జయంతి వేడుకలు




విశాఖపట్నంః డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం భారతదేశానికి ఇంజనీరుగా, శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా, రాష్ట్రపతిగా ఎంతో కీర్తి సంపాదించారని కొనియాడారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన కలాం ఇస్రోలో అనేక కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించడం ద్వారా ఆ సంస్థకు ఎనలేని కీర్తి తెచ్చారని, అలాగే భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ ప్రయోగ వాహనాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన కృషి ఎంతో ఉందని తెలిపారు. ఆయనకు పద్మభూషణ్, పద్మవిభూషణ్ మరియు భారతరత్నలతో పాటు సుమారు 40 విశ్వవిద్యాలయాల నుండి గౌరవ డాక్టరేట్ కూడా పొందారన్నారు. భారత రాష్ట్రపతిగా కలాం 2002లో ఎన్నికయ్యారని తెలిపారు. , ఆయన నిరంతరం విద్యార్థులకు ప్రేరణా తరగతులు నిర్వహించి అనేక మంది విద్యార్థులను అత్యున్నత శిఖరాలను అధిరోహించేందుకు తోడ్పడ్డారని, ఆయన చివరి దశలో కూడా విద్యార్థులతోనే గడుపుతూ తుది శ్వాస విడిచారని, ఆయన యువతకు స్ఫూర్తి దాయకమని, ఆయనను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో రఘురామ్ మొక్కలను నాటారు.

## ఉత్తర నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అవంతి



విశాఖ సిటీ : ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు అద్వర్యం లో నియోజకవర్గ పరిధిలో 31, 32, 37 వార్డులకు చెందిన కల్వర్టు లు, డ్రైనేజీ ల కు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు అక్కయ్యపాలెం సభావేదిక వద్ద నుండి ప్రారంభించారు. అనంతరం అక్కయ్యపాలెం80 అడుగులు రోడ్ లో బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ నాయుకుడు, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అభివృద్ధి చేసి చూపిస్తూ అందరి మన్ననలు చురగొంటున్నారని, అధికారం చేపట్టిన 4 నెలలకే అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి కి తోడ్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కె కె రాజు తో పాటు మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్ మరియు ఇతర కార్పొరేటర్స్, వార్డు అధ్యక్షులు పార్లమెంట్ నాయకులు మరియు వైకాపా నాయకులు పాల్గొన్నారు.



*ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవ సందర్భంగా బాలయోగి గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశారద కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు అందరిచేత చేతులు శుభ్రంగా కడుక్కునే విధానంపై ఆమె డెమో చేసి చూపించారు.*

## మెరైన్ పోలిస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్



అచ్యుతాపురం : పోలిస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా పూడిమడక మెరైన్ పోలీసుల అధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో స్టేషన్లో ఉన్న వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, విశ్వనాధం పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భారత్ చైనాలది దృఢమైన బంధం

ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ వూహాన్ శిఖరాగ్ర సదస్సుకు కొనసాగింపుగా తమిళనాడు తీరంలో జరిపిన సమావేశం ద్వైపాక్షిక సంబంధాలను మలుపు తిప్పడమే కాదు, అంతర్జాతీయ రాజకీయాలను ప్రభావితంచేసే కీలకఘట్టంగా నిలిచిపోతుంది. విభేదాలు వివాదాలుగా మారకుండా, సహకారాన్ని నీరు గార్చకుండా జాగ్రత్తపడాలనే పరిణతిని రెండుదేశాలు ప్రదర్శించడం అభినందనీయం. తమిళనాడు తీరం మీదుగా చైనాతో సాగిన వాణిజ్య సంబంధాలను ప్రధాని మోదీ గుర్తు చేశారు. రెండు వేల ఏండ్లుగా భారత చైనా దేశాలు ఆర్థిక శక్తులని ఆయన వివరించారు. తాము స్నేహితులుగా హృదయపూర్వకంగా చర్చించుకున్నామని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ భేటీ పర్యవసానంగా ఇరుదేశాల ఆర్థిక మంత్రుల సారథ్యంలో ఉన్నతస్థాయి ఆర్థిక వాణిజ్య చర్చా వ్యవస్థ ఏర్పాటు కావడం స్నేహ సహకారాల పట్ల రెండు దేశాల దృఢ నిశ్చయాన్ని వెల్లడిస్తున్నది. రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని విస్తృత పరచడానికి అంగీకారం కుదిరింది. ఇందుకు భిన్నరంగాలను ఎంపిక చేస్తున్నారు. 53 బిలియన్ డాలర్ల మేర వాణిజ్య లోటు పట్ల భారత్ ఆందోళన చెందుతున్నది. ఈ అసమతౌల్యాన్ని సరి చేయాలనే భారత్ వాదన ను చైనా గుర్తించినట్టు తెలుస్తున్నది. జిన్‌పింగ్ పర్యటనకు ముందు పరిణామాల మూలంగా ఈ భేటీ సత్ఫలితాలను ఇస్తుందా అనే ఆందోళన వ్యక్తమైంది. కానీ ఆశించినదాని కన్నా ఈ భేటీ ఫలప్రదం కావడం విశేషం. 21వ శతాబ్దంలో ప్రముఖ ఆర్థికశక్తులుగా ఆవిర్భవించాలనుకున్నప్పుడు ఈ రెండు దేశాలు పరస్పరం సహకరించుకోవడం తప్పనిసరి. చైనాతో సంబంధాలను పటిష్ట పరుచుకోవడంలో కొన్ని అవరోధాలు ఉన్నాయి. సరిహద్దు సమ స్య ఇందులో ప్రధానమైనది. మోదీ- జిన్‌పింగ్ భేటీ నేపథ్యంలో ఇరు పక్షాలకు ఆమోదయోగ్యంగా సరిహద్దు సమస్య పరిష్కారానికి కృషి సాగుతున్నది. ఇందుకు 2005లో ఏర్పాటు చేసుకున్న ప్రాతిపదికలపై చర్చ సాగిస్తున్నారు. రెండు దేశాల అంతర్జాతీయ వ్యూహంలో పాకిస్థాన్ చిన్న అంశంగా మారిపోతుంది. భారత్‌ను పణంగా పెట్టి పాకిస్థాన్ పక్షం వహించడం అమెరికాకే కాదు, చైనాకూ సాధ్యం కాదు. కలహించుకోవడం కన్నా కలిసిసాగడమే ఉత్తమమైన మార్గమని రెండుదేశాలు గ్రహించాయి. చైనా-ఇండి యా ప్లస్ అనే ఈ ప్రతిపాదన భారత్‌కు కూడా అంగీకారయోగ్యంగా ఉన్నట్టు కనిపిస్తున్నది. చైనా ఇప్పటికే నేపాల్, మయాన్మార్, బంగ్లాదేశ్, శ్రీలంక మొదలైన దేశాలతో సంబంధాలను పటి ష్టం చేసుకున్నది. ఆఫ్రికాలో చైనా వాణిజ్యం భారీగా పెరిగింది. ఆర్థికంగా, సైనికంగా చైనా భారత్‌ను మించి పోయింది. సాంకేతిక రంగంలో అమెరికాను అందు కుంటున్నది. అమెరికా తరువాత అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగింది. దాదాపు మూడు ట్రిలియన్ డాలర్ల విదేశీ మారక నిలువలున్నాయి. ఆసియా, ఆఫ్రికా దేశాలలో చైనాతో పోటీ పడటం కన్నా ఉమ్మడిగా వ్యవహరించడం శ్రేయస్కరమా అనేది ఒక వాదన. పొరుగునే ఉన్న బలమైన దేశంతో కయ్యం కన్నా నెయ్యమే మంచిదనే అభిప్రాయం విదేశాంగ నిపుణుల్లో కూడా వ్యక్తమవుతున్నది. అమెరికాతో కన్నా చైనాతోనే భారత్‌కు ఉమ్మడి ప్రయోజనాలున్నా యి. రెండుదేశాలు బహుళపక్ష వాణిజ్యాన్ని కోరుకుంటున్నాయి. ప్రపంచవాణిజ్య సంస్థ వంటి వేదికల పైన, పర్యావరణ పరిరక్షణ విషయంలో రెండు దేశాలు పాశ్చాత్యదేశాల ఎత్తుగడలను తిప్పికొట్టడానికి ఉమ్మడిగా వ్యవహరిస్తున్నాయి. జి20, బ్రిక్స్, షాంఘై సహకార సంస్థ, రష్యా- ఇండియా- చైనా (రిక్) కూటమి మొదలైన బహుళ పక్ష వేదికలపై సమన్వయంతో పోవాలని జిన్‌పింగ్ సూచిస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్ వంటి పలు అంశాలపైనా ఉమ్మడి వైఖరిని ప్రదర్శించాలనే ప్రతిపాదన ఉన్నది. మౌలికవసతుల రంగాల్లో కూడా చైనా కొన్ని ఆకర్షణీయమైన ప్రతిపాదనలను ముందుకు తెస్తున్నది. వాణిజ్య, దౌత్య సంబంధాలు పటిష్టమైతే ఇరుదేశాలకు ప్రయోజనకరం. అందుకే జిన్‌పింగ్ రెండుదేశాల మధ్య వంద ఏండ్ల భవిష్యత్ ప్రణాళిక రచించుకోవాలని అంటున్నారు. చైనాతో సంబంధాలను పటిష్ట పరుచుకోవడంలో కొన్ని అవరోధాలు ఉన్నాయి.

# రైతును ఆదుకోవడమే లక్ష్యం

## శాసనసభ్యులు ధర్మాన ప్రసాద రావు వెల్లడి




శ్రీకాకుళం : కష్టాల్లో ఉన్న రైతును ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీకాకుళం శాసనసభ్యులు ధర్మాన ప్రసాద రావు పేర్కొన్నారు . మంగళవారం ఉదయం స్థానిక ఆనందమయి కళ్యాణమండపంలో నియోజకవర్గ స్థాయి వై.ఎస్.ఆర్ రైతు భరోసా - పి.ఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసింది . ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్.రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసిన శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నుముక అని అభివర్ణించారు. మనకు నిరంతరం ఆహారాన్ని అందించే రైతు కష్టాల్లో ఉంటున్నారని, ఈ సమస్య దేశవ్యాప్తంగా ఉందన్నారు. అటువంటి రైతుల కష్టాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి వై.యస్.ఆర్ రైతు భరోసా పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కౌలు చేసే రైతులు బ్యాంకుల నుండి రుణం పొందినప్పటికీ రైతు భరోసా ద్వారా అందించే ఆర్థిక సహాయం నుండి రికవరీ లేనివిధంగా చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇది కౌలు రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. మంచిపనులు చేసినపుడు ఆ ప్రభుత్వాన్ని అభినందించాలని అన్నారు.

# గ్రేడ్ టు సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి సడలింపు ఇవ్వండి



రాష్ట్రవ్యాప్తంగా బిఎల్‌ఓ విధుల నుండి విముక్తి కలిగించండి.

బిల్లులు ఇస్తూ ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు ఇవ్వండి.

మెయిన్ వర్కర్లతో సమానంగా మినీలకు వేతనాలు చెల్లించాలి .

రాష్ట్ర ఐసిడిఎస్ కమిషనర్ ను కలిసిన అంగన్వాడి ఏఐటీయూసీ బృందం.

అమరావతి : వయసుతో సంబంధం లేకుండా అంగన్వాడీ వర్కర్లకు గ్రేడ్ టు సూపర్వైజర్ పోస్టులు ఇచ్చే విషయమై రాష్ట్ర కమిషనర్ కృతిక శుక్ల పరిశీలిస్తామన్నారని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జె.లలిత ఎస్. మంజుల తెలిపారు. మంగళవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ గ్రేడ్ టు సూపర్వైజర్ల కు గ్రేడ్ వన్ ప్రమోషన్లు ఇచ్చిన వెంటనే అంగన్వాడీలకు పరీక్ష నిర్వహించే ప్రక్రియ పై ఆలోచన చేస్తున్నామని కమిషనర్ తెలిపారు అని అన్నారు. అంగన్వాడీల సమస్యలపై ఏఐటీయూసీ బృందం ఐసీడీఎస్ కమిషనర్ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఆమె సానుకూలంగా స్పందిస్తూ మెయిన్ వర్కర్లు తో సమానంగా మినీ వర్కర్లకు వేతనాలు ఇచ్చే విషయమైపరిశీలన చేస్తామని అన్నారన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు అంగన్వాడీలకు వేతనాలు జమ చేసే విషయమై కసరత్తు చేస్తున్నామన్నారన్నారు. ఇప్పటివరకు బకాయిల బిల్లులు చెల్లించేందుకు బడ్జెట్ రిలీజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. బి ఎల్ ఓ విధులను రాష్ట్రవ్యాప్తంగా తమకు ఆపాలని కోరామన్నారు. విశాఖ జిల్లాలోని అక్షయపాత్ర, అనంతపురం జిల్లాలోని గుత్తి ప్రాజెక్టులో వేతనాల సమస్య వివరించామన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను చెల్లిస్తూ, వారికి బకాయిలు చెల్లించాలని కోరామన్నారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా నుండి అనురాధ అనంతపురం జిల్లా నుండి వైజయంతి, సంఘం రాష్ట్ర నాయకులు సుగుణమ్మ, హెల్డా ఫ్లోరెన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# డిగ్రీ పరీక్షల్లో బార్‌కోడింగ్ విధానం

## సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా .. వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్షల్లో తొలిసారిగా బార్‌కోడింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. ఈ నెల 17 నుంచి డిగ్రీ సెమిస్టర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు వత్తిడిని దరిచేరనివ్వకుండా, ప్రశాంత చిత్తంతో పరీక్షలకు హాజరు కావాలన్నారు. వర్సిటీ విద్యార్థులు పరీక్షల్లో తమ పూర్తిసామర్థ్యాలను ప్రస్ఫుటం చేస్తూ, మెరుగైన ఫలితాలను సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

బార్‌కోడింగ్ విధానం...

వర్సిటీలో తొలిసారిగా విద్యార్థులకు అందించే జవాబు పత్రం బుక్‌లెట్‌పై ప్రత్యేక బార్‌కోడ్‌ను ముద్రించడం జరుగుతుందన్నారు. విద్యార్థి పేరు బుక్‌లెట్‌పై ముద్రించడం, బుక్‌లెట్‌లో ప్రతీ పేపరుపైన బార్‌కోడ్‌ను ముద్రించడం జరిగిందన్నారు. వర్సిటీలో పరీక్షల మూల్యాకనం ప్రక్రియ మరింత వేగవంతం చేయడానికి, సత్వరం ఫలితాలను అందించడానికి ఈ విధానం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.

ప్రశ్నా పత్రాలు సిద్ధం...

పరీక్ష నిర్వహణకు అవసరమైన ప్రశ్నాపత్రాల రూపకల్పన, ముద్రణ, పరీక్ష కేంద్రాలకు పంపే ప్రక్రియను పూర్తిచేసామన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్ష ప్రశ్నాపత్రంలో ఎటువంటి తప్పులు దొర్లినా, సిలబస్‌లో లేని ప్రశ్నలు వచ్చినా విద్యార్థులు తమ కళాశాల ప్రిన్సిపాల్ సహకారంతో వెంటనే వర్సిటీ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...

పరీక్షల నిర్వహణలో వర్సిటీ నియమావళిని ఉల్లంఘించి ఎటువంటి మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహించినా, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి చర్యలకు పాల్పడినా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతందని స్పష్టం చేశారు. అదే విధంగా నిబంధనలు అతిక్రమించిన కళాశాల గుర్తింపు (అఫిలియేషన్‌ను) సైతం 10 సంవత్సరాల కాలం రద్దుచేస్తామన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పటిష్టంగా నిర్వహించడానికి కళాశాలలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. అదే విధంగా సమస్యాత్మక కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని, వీటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



అనకాపల్లిః భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వైసీపీ నాయకులు దాడి రత్నాకర్ అన్నారు. పట్టణంలో జార్జిక్లబ్ వద్ద కలాం 88 వజయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీ చేసారు. అబ్దుల్ కలాం సేవాసంస్థ అధ్యక్షులు కాండ్రేగుల శ్రీరామ్, వ్యవస్థాపక అధ్యక్షులు ఆళ్ల ప్రవీణ్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రత్నాకర్ మాట్లాడుతూ ఆదర్శనీయ జీవితాన్ని అనుభవించిన అబ్దుల్ కలాం సేవలను కొనియాడారు. అలాగే డాక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి అంచలంచెలుగా కలాం ఎదిగిన తీరును వివరించారు. అలాగే వైసీపీ పట్టణ పార్టీ అద్యక్షుడు మందపాటి జానకిరామరాజు మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటు చేసి ప్రతీ ఏటా వర్దంతి జయంతిలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల చందు, దాడి ఈశ్వరరావు, బొడ్డేటి శివ, కర్రి భరత్, బి. కిషోర్, పెంటకోట సాగర్, ఆళ్ల నరేంద్ర, ఉప్పల పవన్, బి. మోహన్, బెజవాడ శ్రీను, అములోజు శ్రీను, ఆళ్ల రాజా, నాని, సాయి, కాండ్రేగుల మనోజ్, అప్పలరాజు, కనకరాజు, బొడ్డేడి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

అనకాపల్లి .... కార్పోరేట్ సంస్థలకు వరాలు కురిపిస్తున్న మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ జీఎస్టీల పేరుతో పెనుభారం మోపుతున్నారని అందుకు నిరసనగా ఈనెల 16 న దేశ వ్యాప్తంగా జరిగే ఆందోళనలో భాగంగా మంగళవారం గవరపాలెం పార్క్ సెంటర్ వద్ద, భవన నిర్మాణ కార్మికులతో జరిగిన సమావేశంలో సిపిఎం కన్వినర్ ఎ. బాలకృష్ణ, సిపిఐ నాయకులు వైఎన్ భద్రం, సిపిఎంఎల్ లిబరేషన్ నాయకులు ఎం. అజయ్ కుమార్, కోరిబిల్లి శంకరరావు, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ్, నాయకులు వెంకటేష్, భవన కార్మికులు పాల్గొన్న ఈసమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో మోడీ తీసుకున్న వ్యతిరేక విదానాల వలన నోట్ల రద్దుతోపాటు జిఎస్టీతో ఉత్పత్తి పడిపోయిందన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు దెబ్బతిన్నాయని లక్షల మంది ఉద్యోగాలు పోయాయని, కొనుగోలు శక్తి పడిపోయాయన్నారు. ఆటో మొబైల్ రంగం పూర్తిగా సంక్షోభానికి గురైందన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా అక్టోబర్ 10 నుండి 16 వరకు దేశ వ్యాప్తంగా ఆందోళన జరుగుతున్నాయన్నారు. 16 వ తేదీన విశాఖ జిల్లాలో రాస్తారోఖోలు ఆందోళనలు తదితర రూపాలలో నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్మికులు, వామపక్ష నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# అక్కిరెడ్డిపాలెంలో నేడు ఉచిత మంచినీటి ట్యాంకర్ ప్రారంభం




అనకాపల్లి ... మండలంలోని అక్కిరెడ్డిపాలంలో ప్రజలకు ఉచితంగా మంచినీరు సరఫరా చేసేందుకు వాటర్ బ్యాంకులకు ప్రారంభించనున్నట్లు నిర్వాహకుడు సాలాపు సూరిఅప్పారావు తెలిపారు. తన తండ్రి స్వర్గీయ సాలాపు చెల్లిబాబు జ్ఞాపకార్ధం రెండు ట్యాంకుల ద్వారా ట్రాక్టర్‌తో అక్కిరెడ్డిపాలం పంచాయితీ పరిధిలో ప్రజలకు ఉచితంగా తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టమన్నారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర ప్రదాన కార్యదర్సి దాడి వీరభద్రరావు, ఎంపీ డాక్టర్ కేవి సత్యవతి, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాద్, వైసీపీ పార్లమెంఇట పరిశీలకులు దాడి రత్నాకర్, దాడి జయవీర్ ప్రారంభింభిస్తారని అన్నారు. అనంతరం నిరుపేదలకు వికలాంగలకు దుప్పట్ల పంపిణీ కార్యాక్రమాన్ని నిర్వాహిస్తున్నామని సూరిఅప్పారావు తెలిపారు.

# గౌరమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే బూడి

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి లో రామకోవెల వద్ద ఏర్పాటు చేసిన పౌర్ణమి గౌరమ్మ ను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు మంగళవారం దర్శించుకొని అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేశారు . స్థానిక కొదండరాం యూత్ ఆధ్వర్యంలో లో ఈ అమ్మ వారిని నెలకొల్పారు. ఇక్కడ నెల రోజులు పాటు గౌరమ్మ ప్రత్యేక పూజలు అందుకోనుంది, ఈ సందర్భంగా పలు సంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు,. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, బూరె బాబురావు, చల్లా తతియ్యలు, సోమిరెడ్డి పేరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ లో జరుగుతున్న మొట్టమొదటి తెలుగు మ్యూజికల్

**- కాన్సర్ట్ కు వ్యాఖ్యాతగా వీరుమామ**



విశాఖపట్నం : ఈవెంట్స్ లో ఆంధ్ర ప్రదేశ్ మరియు వివిధ దేశాల్లో అగ్రగామి సంస్థ గా ఉన్న వీ టీమ్ చైర్మన్ వీరుమామ కు ఈ నెల 18 న సింగపూర్ లో జరగుతున్న మొట్ట మొదటి సంగీత కాన్సర్ట్ కు వ్యాఖ్యాతగా పిలుపు వొచ్చింది. ఇప్పటికే తన యాంకరింగ్ తో ఐపీల్, సి,సి,ఎల్ ,మరెన్నో ఆడియో లాంఛస్,సినిమా కార్యక్రమాలతో ఉర్రుతలూగించిన వీరుమామ సింగపూర్ లో సింగర్ మనో, రమ్య బెహ్రా,సింగర్ శిరీష, ఇస్మార్ట్ శంకర్ నభ నటాషా తో పాటు గేట్ వే ఆడిటోరియం లో జరగనున్న ఝుమ్మంది నాదం కార్యమంలో పాల్గొంటారని తెలిపారు. అక్కడ తెలుగు వారితో పాటు, సింగపూర్ ప్రజలకు ఒక సరికొత్త అనుభూతి కలిగేలా ఆర్కా ఆధ్వర్యంలో ఈ ఈవెంట్ జరుగుతునట్టు తెలిపారు.

# సింహాద్రినాథునికి అన్నదానం నిమిత్తం లక్ష విరాళం



సింహాచలం: భక్తుల కొంగుబంగారం సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి విశాఖ ఎన్ ఏ డీ ప్రాంతానికి చెందిన పి నాగేశ్వర రావు అనే స్వామి భక్తుడు 1లక్ష 116 రూపాయలు విరాళం ను స్వామి అన్నప్రసాధం గాను సమర్పించారు ఈ చెక్ ను మంగళవారం నాడు ఆయన కుటుంబ సభ్యులు సమేతంగా ఆలయ సుపెర్డేంట్ రమణ కుఅందజేశారు . అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# రైతుతో బాటు జగన్మోహనరెడ్డి అందరికీ భరోసా

**పర్యాటక శాఖ మంత్రి ఎం శ్రీనివాసరావు**



పెందుర్తి : లో 13500 లతో రైతుకు భరోసా కల్పించిన జగన్మోహన రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం పేద వారందరికీ భరోసా గానే ఉంటారన్నారు. మంగళవారం పెందుర్తి లో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో రూ.222 కోట్లను రైతులకు భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. దీనిలో రూ.6 వేలు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నుండి మిగిలిన రూ. 7500 రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. రూ మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని ప్రతి నియోజకవర్గంలో శీతలీకరణ గిడ్డంగులు, గోదాములు, అవసరం మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతు అభివృద్ధికి భూసార పరీక్షలు, విత్తనాలు, ఎరువులు సరఫరా, సమగ్ర సూక్ష్మపోషక యాజమాన్య పథకం, ఉచిత పంటల బీమా పంట రుణాలు అమలు మొదలైనవాటితో పాటు గ్రామ సచివాలయం లో గ్రామీణ వ్యవసాయ సహాయకులను నియమించడం జరిగిందని తెలిపారు. వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదరికంలో ఉన్న వారికి ఏమి అవసరమో ముఖ్యమంత్రికి తెలుసని అందుకే ఆటోవాలా కు పదివేల రూపాయలు, ఆరోగ్య శ్రీ, అమ్మ వడి మొదలైన పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ఎన్నికైన మొదలు రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి అన్నారు. రైతు తన ఖాతాలో ఒక్క రూపాయి జమ చేస్తే ప్రభుత్వం వారి పంటకు భీమా సొమ్ము మొత్తం చెల్లిస్తుందని తెలిపారు.

: పెందుర్తి నియోజకవర్గం లో

వైయస్సార్ రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాస రావు ముందుగా మంత్రి గారు ఎద్దుల బండి నడపగా ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ విఎంఆర్డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**In the Honourable Court of the IV A.C.M.M at Visakhapatnam**
**CC 334/2014**

**Between :**
**N.Venkata Rama Reddy ...Complainant**
**And:**
**T.Ramana ...Accused**

**NOTICE UNDER SECTION 82 OF CRIMINAL PROCEDURE CODE**

**To :**
**Tangeta Ramana S/o.Appa Rao**
**Hindu, aged 50 yrs, R/at D.No.23-7-31,**
**Gowripattapy Tataji Nilayam,**
**Doodavari Veedhi, Visakhapatnam-1.**

It is informed to you that above complainant filed case against you U/S 138 of N.I. Act and the same is pending before the above Hon'ble court since long back though the Hon'ble court issue N.B.W against you, you are not attended the court you are wanted accused as you are absconded or concealing your self so that warrant cannot be executed, you are hear by required to appear at the above Hon'ble court on **15/11/2019 at 10.30 am.** else the Hon'ble court take next step against you.

**By order**
**K.Ramakanth Reddy B.A,B.L**
**Advocate**
**Flat No.202, Sri Saikrishna Residency**
**D.No.45-43-13, Srinivasa Nagar,**
**Akkayyapalem, Visakhapatnam-16.**
**Cell No: 9247775268.**

**IN THE HONOURABLE COURT OF XIIth ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**A.I.P.2/2019**

**Between:**
**Varri Jaya Lakshmi ...Appellant**
**And:**
**Pujari Vimala Kumari and 14 others ...Respondents**
**To**
**R5: Kurasa Demudamma, W/o.K.Sanyasi Naidu, r/at Sri Varalakshmi Enclave-I, Plot No.303, Near SBI Madhavadara, Visakhapatnam.**
**R9: M.Lakshmi, W/o.M.Satyanarayana, r/at Dr.No.39-22-35/4/2, Kalinga Nagar, Madhavadara, Visakhapatnam.**
**R10: Mandapaka Ramanamma, W/o.late Satyam, r/at Dr.No.50-50-30/1, Near Ceat Shop, Balayya Sastry Layout, Seethammadhara, Visakhapatnam.**
**R11: M.Santhamma, Surname and husband's name not known to the Appellant, C/o.late Appalanaidu, r/at Dr.No.39-22-65/12/1, Kalinga Nagar, Madhavadara, Visakhapatnam.**
**R12: M.Ramakrishna, Surname and husband's name not known to the Appellant, rest-do-**
**R13: Appalanarasamma @ Divya, Surname and husband's name not known to the Appellant, rest-do-**

**NOTICE**

Please take notice that the above named Appellant filed the above Appeal against the decree and judgement in I.P.47/2014 on the file of IInd Addl. Senior Civil Judge, Visakhapatnam against you before this Honourable Court and the matter is coming for your appearance and the matter stands posted to **06-11-2019,** on that day you are personally or through Advocate attend before this Honourable Court at **10.30 a.m.,** failing which the matter will be decided as per Law in your absence.

**SHAIK. ANARKALI,**
**Advocate,**
**Visakhapatnam.**
**Cell No: 9010810570**

## పరిశుభ్రమైన త్రాగునీరు మానవాళికి అవసరం



నీటి శుద్ధీకరణ పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజలు

అనంతగిరి : మండలంలో గల కాశీపట్నం పంచాయతీ లో కాశీపట్నం గ్రామంలో వరంగల్ బాలవికాస్ సేవా సంస్థ స్పాన్సర్ చేసిన సుద్ధీకరణ పథకం ని కాశీపట్నం లో గల హెలీ స్పిరిట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బాలవికాస్ ప్రాజెక్టు మేనేజర్ ప్రతాప్ రెడ్డి, కోఆర్డినేటర్ బాల మోహన్,అబ్బులు,నరేశ్, కాశీపట్నం మాజీ సర్పంచ్ దేముడు, పంచాయితీ కార్యదర్శి రామస్వామి,హెలీ స్పిరిట్ సేవా సంస్థ సిబ్బంది గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతు భరోసాను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్



అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం కోసం ప్రవేశ పెట్టిన రైతు భరోసాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ విజ్ఞప్తి చేసారు. మండలంలోని కూండ్రం గ్రామంలో పిఎం కిసాన్ రైతు భరోసా కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా హాజరైన రైతులను ఉద్దేశించి, ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులతో మూడు దశలుగా రైతులకు నిధులు అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఐదువేల ఐదు వందల 10 కోట్లు ఈపథకానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. 13 జిల్లాల్లో మూడు విడుతల గా అర్హులైన రైతులకు కౌలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన హామీలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద రావు, వైసీపీ నాయకలు డాక్టర్ విష్ణుమూర్తి, మళ్ల బుల్లిబాబు, మందపాటి జానకిరామరాజు, గొర్లి సూరిబాబు, దంతులూరి శ్రీధర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్‌లో భారతరత్న అబ్దుల్‌కలామ్ జన్మదిన వేడుకలు



పెద్దాపురం : పెద్దాపురం రామారావుపేటలో గల శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్ నందు భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, స్వర్గీయ ఏపీజె అబ్దుల్‌కలాం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.విజయ్ ప్రకాష్, పాఠశాల సి.ఓ.ఓ. లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్.రావు, ప్రొఫెసర్ ఎస్.ఆర్. సంతానం మరియు ఎకాడమిక్ కో-ఆర్డినేటర్లు పాఠశాలలో గల అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి. హెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ కలాంగారు విద్యార్థులనుద్దేశించి 10 విజయ నియమాలను సూచించారని వివరించారు. ప్రతీ విద్యార్థి తన యొక్క లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి, దాని కోసం కలలు కని, ఆ కలలను సాకారం చేసుకోవాలి అని అన్నారు. ప్రొఫెసర్ సంతానం గారు మాట్లాడుతూ అత్యధిక డిగ్రీలు పొందిన వ్యక్తి అబ్దుల్ కలాం గారు అని, ఆయనకు ఉపాధ్యాయుడిగా బోధన చేయడం ఎంతో ఇష్ట మని పేర్కొన్నారు. పాఠశాల సి.ఓ.ఓ. లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్. రావు మాట్లాడుతూ రాష్ట్రపతి అయినప్పటికీ, భారతరత్న అవార్డు పొందినప్పటికీ కలాం చాలా సాదాసీదా జీవితాన్ని గడిపారని, ఆయనతో ఉన్న జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్య క్రమంలో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల డైరెక్టర్ సి.హెచ్.విజయ్ ప్రకాష్, పాఠశాల సి.ఓ.ఓ. లెఫ్టినెంట్ కమాండర్ కె.యస్.రావు, ప్రొఫెసర్ ఎస్.ఆర్.సంతానం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ హేండ్‌వాష్ డేలో విద్యార్థులు



ఆనంతగిరి : ప్రపంచ హేండ్ వాష్ డే పురస్కరించుకొని మండలంలో ఆశ్రమొన్నత,ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ హేండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు.అయితే మండలకేంద్రంలో గల బాలిక 1 ఆశ్రమొన్నత పాఠశాలలో మాత్రం విద్యార్థినులను ఆకట్టు కునేవిధంగా ప్రధానోపాధ్యాయలు మల్లీశ్వరి ఆధ్వర్యంలో మనచేతులు మనభవిష్యత్తు అంశాలతో పాఠశాల విద్యార్థులచే వినూత్నమైన ఆట ఆధారిత పద్ధతులను ఉపయోగించి ఆరోగ్య పరిరక్షణ లోభాగంగ మరుగుదొడ్లు మరియు చేతులు శుభ్రపరుచుకోవడం వంటి అంశాలతోపాటు ఆరోగ్య పధిసూత్రాలును అవగాహన చేస్తూ,విద్యార్థులచే వివిధ రకాల న ృత్యాలు ప్రదర్శించి అందరిని ఆకట్టు కోవడం తో పాటు మండలంలోని బాలిక 1 పాఠశాల ముందువరుసలో నిలిచింది.అలాగే మండలంలో 150 ప్రాథమిక పాఠశాలలో కూడా ప్రపంచ హేండ్ వాష్ దినం జరుపు కున్నట్టు మండల విద్యాశాఖాధికారి ఎల్ బి వెంకటరావు తెలిపారు. ప్రధానంగా ప్రధానోపాధ్యాయులు నరాజి మల్లేశ్వరావు ఆధ్వర్యంలో నడిమివలస ఎంపిపి పాఠశాల నందు ఎంఇఓ వెంకటరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగిందని మిగతా పాఠశాలలోకూడా ఆయా ప్రధానోపాద్యుల అద్వర్వములో నిర్వహించారని ఆయన విలేకరులకు తెలిపారు. కార్యక్రంలో సుమారుగా 4500 మంది విద్యార్థులకు ఆరోగ్యం పరిశుభ్రత వంటి అంశాలతో పాటు ఆరోగ్యంపై పది సూత్రాల అవగాహన చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమలో అనంతగిరి వైద్యా ధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొని విజవంతం చేశారు.

## వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి



పెద్దాపురం : వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. మంగళవారం స్థానిక మరిడమ్మ అమ్మవారి దేవస్థానం కల్యాణ మండపంలో వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మరియు రైతు దవులూరి సుబ్బారావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఎడీఏ రత్న ప్రశాంతి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం లాభసాటిగా లేనందున రైతు నష్ట పోతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి అనేక రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. పెట్టుబడికి రుణాలు, గిట్టుబాటు ధర,తదితర పథకాల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చుతున్నారని చెప్పారు.వ్యవసాయం కుంటుపడితే ఆహారానికి కొరత ఏర్పడు తుందని అన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న ప్రయోజనాలను ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సభలో సామర్ల కోటకు చెందిన రైతు దవులూరి సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల కష్టాలను కడతేర్చడానికి కంకణం కట్టుకున్నారని అందులో భాగంగానే వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి సంవత్స రానికి రూ.13,500 అర్హత కలిగిన రైతులకు వాయిదాల పద్ధతిలో జమచేయడం జరుగుతుందని అన్నారు.ఈ విధంగా ఈ పథకాన్ని 5 సంవత్సరాలు కొనసాగిస్తారని, దీని ద్వారా రైతు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. అనంతరం వైఎస్సార్ రైతు భరోసా చెక్కును తాటిపర్తికి చెందిన రైతు గోలి నారాయణ మూర్తికి శాసన సభ్యులు చిన రాజప్ప మరియు రైతు దవులూరి సుబ్బారావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు వైఎస్సార్ రైతు భరోసా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల అంశాలపై బుర్రకథ కళాకారులచే ప్రదర్శన ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకంపై ముఖ్యమంత్రి సందేశాన్ని సామర్లకోట మండల వ్యవసాయ శాఖ అధికారిణి సత్య సభలో చదివి వినిపించారు.ఈ సభలో ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం వ్యవసాయ శాఖ అధికారిణి ద్వారాకాదేవి,పెద్దాపురం,సామర్లకోట తహశీల్దార్లు పద్మావతి, జితేంద్ర, పెద్దాపురం ఎంపిడిఓ రమణారెడ్డి, మహారాణి సత్రం మాజీ చైర్మన్ కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, గోలి దొరబాబు, నియోజకవర్గ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**వేములపూడి జిల్లా ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు సెట్ మోహన్‌రావు సమక్షంలో 2002 - 2003 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు 20 వేల రూపాయల విలువ చేసే ఆ కల కు ఉపయోగించే దుస్తులను పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు**




## అందరికి ఆరోగ్యం - అదే బ్రాండిక్స్ ధ్యేయం



### బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి

అచ్యుతాపురం : అందరికి ఆరోగ్యం - అదే బ్రాండిక్స్ ధ్యేయమని బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి అన్నారు. బ్రాండిక్స్ ద్వారా కంటి శస్త్రచికిత్సల చేయించుకోవడానికి వెళ్లిన వారికి శంకర్ కంటి హాస్పిటల్ లో కల్పిస్తున్న సదుపాయాలపై స్వయంగా పరిశీలించినట్లు దొరస్వామి మంగళవారం తెలిపారు. అలాగే శంకర్ ఫౌండేషన్ సిఇఓ మణిమాల ను కలిసి వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలిసికున్నట్లు ఆయన తెలిపారు.

## 80శాతం హామీలు పూర్తి చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే

### రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనువాసరావు



సబ్బవరం : 80శాతం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సబ్బవరం సభలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో మంగళవారం రైతు భరోసా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనువాసరావు, ద్రోణం రాజు శ్రీనువాసరావు, ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనువాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నాలుగు నెలల్లో 80% ఘనత హామీలు పూర్తి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేనని అన్నారు. రైతుభరోసా పథకం క్రింద ప్రతి రైతుకు సంవత్సరానికి పెట్టుబడి సాయం కింద 12,500 రూపాయలు నేరుగా రైతుల ఖాతాలో ప్రభుత్వం జమచేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. ఇది మూడు దపాలుగా వస్తుందన్నారు. నవరత్న పథకాలన్నింటిని జగన్మో హన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో జగన్ పాదయాత్రలో ఆటో యజమానులకు, మత్స్య కారులకు, చేనేత కార్మికులకు హామీలను నెరవేరుస్తా రన్నారు. దశల వారీగా మద్యనిషేధాన్ని అమలు చేస్తామన్నారు. వైఎస్ జగన్ నిరుద్యోగులకు వాలంటీర్లు 1.27 మందికి సచివాలయ ఉద్యోగాలు ఇచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు ఋణమాఫీ చేస్తామని ఐదు సంవత్సరాల్లో ఋణ మాఫీ చేయ లేకపోయారని ఆయన ఆరోపించారు. జగన్ నాలుగు నెలల్లో 80% హామీలు నెరవేర్చారని ఇది చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని అన్నారు. రైతులకు 9 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తుందని, 0 వడ్డీతో ఋణ సదుపాయం కల్పించిందని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. పార్టీలకు అతీతంగా రైతు భరోసా రైతన్నలకు ఇస్తుందన్నారు. ఇంకా ఆన్‌లైన్ కాని రైతులు ఆందోళన చెందవద్దని ఇంకా నెల రోజులు వ్యవధి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికార్లు, తహశీల్థార్ కె.రమాదేవి, ఎంపిడిఓ రమేష్‌నాయుడు, ఉపాధ్యాయ ప్రతినిధి బి.వి రమణ, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, తుంపాల అప్పారావు, గొర్లె ఉమామహేశ్వరరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విశాఖ బాలోత్సవం 2019 బ్రోచర్ ఆవిష్కరణ



విశాఖపట్నం : ముత్తంశెట్టి శ్రీనివాసరావు నివాసంలో మంగళవారం విశాఖ బాలోత్సవం 2019 బ్రోచరు ఆవిష్కరించారు. నగరంలో స్టీల్ ప్లాంట్ ఒక వేదికగా మరియు నగరంలో ఆంధ్ర యూనివర్సిటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఒక వేదికగా విశాఖ బాలోత్సవం నిర్వహణ జరుగు తున్నది. నవంబరు 19 నుంచి 21 వరకు స్టీల్ ప్లాంట్ లో 29, 30 నవంబర్ మరియు డిసెంబర్ 1 నగరంలో ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. బాలల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటు వంటి బాలల ఉత్సవాలు ఎంతో సహకరి స్తాయని మంత్రి గారు తెలియజేశారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఇటువంటి కార్యక్రమాన్ని తీసుకోవడాన్ని ఆయన అభినందించారు. నగరంలో గతంలో ఎప్పుడూ ఇటువంటి ప్రోగ్రాం నిర్వహించలేదని కాబట్టి విద్యాసంస్థలు, నగర ప్రముఖులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున విద్యార్థులందరినీ ఇందులో భాగ స్వాములు చేయాలని, అవసరమైన సహాయ సహకారాలు అందిం చాలని కోరారు. ఈ బాలోత్సవాలకు మంత్రిగారు గౌరవ చైర్మన్గా ఉండగా కలెక్టర్ చైర్మన్‌గా, ద్రోణంరాజు శ్రీనివాస్ రావు, వైస్ చైర్మన్‌గా ఇతర అనేకమంది విద్యావేత్తలు, ప్రముఖులు, బాలల కోసం పనిచేస్తున్న సంస్థలు ఆహ్వాన సంఘంలో వున్నారు. ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో బాలోత్సవముకు అవసరమైన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ ఎంవీ.సత్యకుమారి, క్లబ్ ప్రతినిధులు శివ నాగేశ్వరరావు, వెంకట్రావు, పద్మ పాల్గొన్నారు.



**దక్షిణ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 15, 31, 44 వార్డులలో దొండపర్తి పరదేశమ్మ ఆలయం వద్ద ఈ ప్రజాదర్బార్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అల్లూరి సత్యనారాయణరెడ్డి, 31వవార్డు నాగేంద్ర, 44వవార్డు ఇరోతి చిన్నకుమార్, లక్ష్మి శివప్రసాద్, శంకరరావు, కోటేశ్వరరావు, రమణారావు, కోటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

# మీకు నేను తోడుగా ఉంటాను... మీకు ఎవ్వరు ఇబ్బంది పెట్టినా నేనున్నాను

## అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు

అరకులోయ : అరకు మండలములో మాడగడ పంచాయతీ కేంద్రం లో స్థానిక నాయకులు మండియకేడి.బాలరాజు ఆధ్వర్యంలో వై.యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాసి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర అభివ ృద్ధికి ముందడుగు వేస్తుందన్నారు కేవలం ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల 14 రోజుల్లోనే లక్షల మందికి సచివాలయ పేరుతో ఉద్యోగాలు ఇచ్చింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని. జగన్మోహన్ రెడ్డికి ఘనతేనని ఆయన చెప్పారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందరు చేయడమే ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు..230 మంది టిడిపి నాయకులు వైఎస్ఆర్సిపిలో చేరిక. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పథకాలకు ఆకర్షితులై తండోపతండాలుగా టిడిపి నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు దీంట్లో భాగంగానే సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పంచాయతీకి చెందిన 24 గ్రామాలనుండి 230 మంది టిడిపి కార్యకర్తలు నాయకులు వార్డు మెంబర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఎమ్మెల్యే పాల్గుణ చెప్పారు అలాగే ప్రభుత్వ తీరు ని ప్రభుత్వం చేపడుతున్న పార్టీలో చేరుతున్నట్లు ఆయన చెప్పారు 300 మంది కు రంగుల పంపిణీ..... పంచాయతీ పరిధిలో గల వ ృద్ధులకు మండి య్య కేడి బాలరాజు సహకారంతో రగులు పంపిణీ చేస్తున్నట్లు వారు చెపరు అలాగే 50 మంది వితంతు లకు చీరలు పంపిణీ 100 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు వంటి సేవా కార్య క్రమాలు చేయడం పార్టీకి ఎంతో దోహదపడు తుందని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కొనియాడారు. పార్టీ కోసం పని చేసిన వారికి ప్రతి ఒక్కరి పార్టీ గుర్తిస్తుందని వారి కష్టాన్ని వ ృథా చేయకుండా వారికి ఎప్పుడూ పార్టీ కాపాడతాయని ఆయన చెప్పారు అలాగే మాడగడ పంచాయతీ కేంద్రం వద్ద సిసి రహదారులు డ్రైనేజీలు నిర్మాణం కు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని దీంతోపాటు మిగతా గ్రామాల పరిధిలో కూడా అన్ని రకాల అభివ ృద్ధి తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని ఆయన చెప్పారు.ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు ఘన సన్మానం. ఆత్మీయ సమ్మేళన సదస్సులో భాగంగా ఉపాధ్యాయులు మండి య్యాకెడ్డి సుబ్బారావు. హుసేన్. బాలాజీ. పహుల్.అలాగే మరికొంతమంది ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మత్యలింగం జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ .పిఎసిఎస్ అధ్యక్షులు మండి లక్ష్మి. మండల అధ్యక్షులు గా సి. మహేష్. రంజిత్. ఎంపిటిసిలు సుందర్ రావు. భాస్కర్ రావు.గేన్ను తదితరులు పాల్గొన్నారు.

# ఏడబ్ల్యూసిలో ఇంటర్ నేషనల్ హేండ్ వాష్‌డే

విశాఖపట్నం : ఇంటర్ నేషనల్ హేండ్ వాష్‌డే సంద ర్భంగా ఐసిడిఎస్ యూనిట్-2 సీడీపీవో జి.శారదాదేవి ఆదేశాల ప్రకారం సూపర్‌వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి సూచన మేరకు కెఆర్ఎం కాలనీ-1 ఏడబ్ల్యూ సిలో ఇంటర్ నేషనల్ హేండ్ వాష్‌డే నిర్వ హించి తల్లు లకు, పిల్లలకు చేతులు కడుక్కో వడం వల్ల 90 రకాల వ్యాధుల నుండి రక్షింప బడవచ్చని చెప్పి ఏడు స్టెప్పుల గురించి పిల్లలచేత చేయించడం జరిగిందని ఆర్.సుబ్బలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలిం తలు, తల్లులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా మండలస్థాయి కబడ్డీ జట్లు ఎంపిక



నియోజక వర్గస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినీలతో ఉపాధ్యాయులు

చోడవరం : మండలంలోని లక్కవరం గ్రామం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి కబడ్డీ జట్లు ఎంపిక మంగళ వారం ఉత్సాహంగా సాగింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో మండలం నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా అండర్-14, అండర్-17 విభాగాల నుంచి జూని యర్స్ 12 మంది, సీనియర్స్ 12 మంది క్రీడా కారులను బాల, బాలికల నుంచి నియోజక వర్గస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి.జె. సుందర్ సింగ్, పి.డి, ఎస్.అప్పల నాయుడు, వివిధ పాఠవాలలకు చెందిన పి.ఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరసనల మధ్య గవర్నర్ పర్యటన

## - పిలుపు లేదని మంత్రి మల్లాడి నిరసన



యానాం :నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడానికి పలువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు రోజుల పర్యటనకు వచ్చిన పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ కిరణ్ బేడీ కి ప్రజల నిరసనల హోరు లు మధ్య పర్యటన సాగింది .మంగళవారం ఉదయం స్థానిక వి వి వి ఐ పి అతిథి గృహం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం అక్కడ ఉన్న ప్రజలకు అభివాదం చేయడానికి వెళ్ళినప్పుడు నిరసనల సెగ మొదలయింది .యానాం అభివృద్ధిని ఏళ్ల తరబడి అడ్డుకోవడం ఆగదు అంటూ నిరసనలు తెలియజేశారు .పేదలకు ఇచ్చే ఉచిత బియ్యం ఇవ్వాలని ,డబ్బు వద్దంటూ నినాదాలు చేశారు .డైలీ రేట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ నినాదాలు చేశారు .అక్కడ నుండి కురసం పేట టైడల్ లాక్ దగ్గర ఇసుక ర్యాంపును పరిశీలించారు .కనకాల పేట డబ్బింగ్ యార్డు ,విష్ణాలయం వీధిలోని మీసాల వెంకన్న దేవాలయమును సందర్శించి గుడి కూల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు .దేవస్థాన కమిటీ చైర్మన్ కాప గంటి ఉమా శంకర్ కమిటీ సభ్యులు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు .బాలాలయం లో పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా గవర్నర్ కిరణ్ బేడీ మాట్లాడారు .అతి పురాతనమైన దేవాలయాన్ని కూల్చే ముందు ప్రజలందరి నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేదన్నారు .యానాం పర్యటనకు వచ్చినప్పుడు మంత్రి మల్లాడి కృష్ణారావు వచ్చి ఉంటే బాగుండేదన్నారు .నేను వస్తున్నాం అని తెలుసు కదా అలాంటప్పుడు నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఏముందన్నారు .యానాం పర్యటన ముగిసిన తర్వాత మంత్రి మల్లాడి తో యానాం సమస్యల పై మాట్లాడతా నన్నారు .అక్కడ నుండి గోదావరి మధ్యలో ఉన్న ఐలాండ్ నెంబర్ 5 పనులను పరిశీలించారు .గిరి యాం పేటలోని జూనియర్ కళాశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు ,ఉన్నత పాఠశాల ,ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు .విద్యార్థులకు పెన్నులు ,పెన్సిలు అందజేశారు .యానం సామాన్య ప్రభుత్వాసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఆస్పత్రి అధికారులతో చర్చించారు .ఈ కార్యక్రమాలకు వెళ్లేటప్పుడు ఆయా గ్రామాల ప్రజలు నల్ల బ్యాడ్జీలు ,జండాలు ,బుడగలు .,ప్లా కార్డులు చేతపట్టుకొని నోటికి నల్లని క్లాత్ తులు కట్టుకొని నిరసనలు తెలిపారు .పేద ప్రజల అందరికీ ఉచిత బియ్యం పంపిణీ చేయాలంటూ ప్లా కార్డులతో సూచించారు .ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి శివరాజ్ మీనా పుదుచ్చేరి ఐ జి సురేంద్ర కుమార్ యాదవ్ ,ఎస్ ఎస్ పి రాహుల్ అగర్వాల్ ,ఎస్పి రచనా సింగ్ ,సీఐ భక్తవత్సలం ఎస్ ఐ లు ,సురేష్ ,ఆల్పం రాజ్ ,కనకారావు ,నూకరాజు ఇతర ఉన్నత అధికారులు బిజెపి ,ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



# గవర్నర్ పర్యటనకు దూరంగా మంత్రి మల్లాడి

యానాం : పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి పర్యటనకు దూరంగా ఉన్నారు పర్యటన పై నిరసన తెలిపారు. యానాం పర్యటనకు వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం తెలియజేయవలసిన ఉన్నప్పటికీ చివరి నిమిషం వరకు ఎదురు చూసిన ఆయన నల్ల చొక్కా ధరించి నిరసన తెలిపారు .యానాం అభివృద్ధికి సంబంధించిన ఫైళ్ళను పెండింగ్లో పెట్టి తప్పుడు ఫిర్యాదులను ఆసరా చేసుకుని యానం వచ్చిన గవర్నర్ కు ప్రజలు నిరసనలు తెలియజేసి మంచి పని చేశారన్నారు. యానాం అభివృద్ధిని , ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని లక్ష్యంతో గవర్నర్ పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .

ఈ వ్యవహారంపై పుదుచ్చేరి శాసనసభ స్పీకర్ కు ఫిర్యాదు చేస్తానన్నారు

.కేంద్ర ,రాష్ట్రాలలో ఏ ప్రభుత్వం ఉన్న అభివృద్ధికి కృషి చేయడమే నా ఏకైక లక్ష్యం అన్నారు.యానం ప్రాంతపు అభివృద్ధి ,ప్రజల అభివృద్దే నా ధ్యేయమన్నారు .ఎన్ని అడ్డంకులు వచ్చినా యానాం అభివృద్ధిని ఎవరు ఆపలేరన్నారు .

# గుండె పోటుతో ప్రభుత్వ ఉద్యోగి మృతి



యానాం :ప్రభుత్వం మినీ సివిలైజేషన్ ఆర్థిక గణాంక శాఖ లో యూ డి సి గా పనిచేస్తున్న మురికి పెద్ద అప్పారావు 55 ఆకస్మిక గుండెపోటుతో మరణించాడు .పుదుచ్చేరి గవర్నర్ కిరణ్ బేడి రెండు రోజుల తన అధికార పర్యటనలో భాగంగా యానాం వచ్చిన సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక పరిపాలన అధికారి కార్యాలయంలో విధి నిర్వహణలో ఉండగా ఆకస్మికంగా గుండెపోటు వచ్చి మృతి చెందాడు .మృతుడికి భార్య ,కుమారుడు ఉన్నారు .మృతి పట్ల సహజ ఉద్యోగులు ,కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతి చెందారు .మృతి వార్త విన్న కొద్దిసేపు ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు హుటాహుటిన యానం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతికి దారితీసిన వివరాలను తెలుసుకొని తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటానని తనకెంతో ఆత్మీయుడు గా ఉన్న అప్పారావును కోల్పోవడం కోలుకోని డబ్బని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .

## భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో

# ఊంజల్‌సేవ నిర్వహిస్తున్న మంత్రి మల్లాడి



యానాం: భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీకృష్ణ చైతన్య యాదవ సంఘం, శ్రీ సూర్య బలిజ సంఘం ఉత్సవదారులుగా ఆలయ సముదాయ కమిటీ ఆధ్వర్యంలో డోలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు స్థానిక విష్ణాలయం వీధిలో గల వెంకటేశ్వర స్వామి బాల ఆలయంలో తిరుమల తిరుపతి తరహాలో జరిగే బ్రహ్మోత్సవాలు సోమవారం అష్టలక్ష్మి యోగం తదితర పూజా కార్యక్రమాలను పండితులు వాడపల్లి గోపాల చర్యలు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ నుండి పవళింపు సేవ వరకు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సముదాయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమా శంకర్, గంధం శంకర్రావు ,ఆకులు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ఉంజల్ సేవ మంత్రి మల్లాడి దంపతులు యానం భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బాల ఆలయంలో తిరుమల తిరుపతి తరహాలో జరుగుతున్న 17వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో నిర్వహించిన ఉంజల్ సేవ లో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సతీమణి విజయలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక వీధిలో గల భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బాల ఆలయంలో ఆలయ సముదాయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవదారుచే అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంత్రి మల్లాడి దంపతులు నక్షత్ర ఉత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా ఎస్పీ రచన సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ దారులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు తిరుమల తిరుపతి తరహాలో జరుగుతున్న 17వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో నిర్వహించిన ఉంజల్ సేవ లో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సతీమణి విజయలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక వీధిలో గల భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బాల ఆలయంలో ఆలయ సముదాయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవదారుచే అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంత్రి మల్లాడి దంపతులు నక్షత్ర ఉత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా ఎస్పీ రచన సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ దారులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# దోమల నియంత్రణ మిషన్లు ప్రారంభించిన మంత్రి మల్లాడి



యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలోని ఓఎన్‌జిసి సమురు సంస్థ సహకారంతో ఐటిఐ మిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో వేరపాటు చేసిన దోమల నియంత్రణ యంత్రాలను సోమవారం పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు

యానం శివారు ప్రాంతమైన సావిత్రి నగర్ , గిరింపేట, దరియా ల తిప్ప గ్రామాలలో ఐ టి ఐ లిమిటెడ్ భారత ప్రభుత్వ రంగ సంస్థ ఏర్పాటుచేసిన ట్రాకిటఱ నౌ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వారు తయారుచేసిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దోమల నియంత్రణ యంత్రాలను పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి శివరాజ్ మీనా, మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, ఓఎన్‌జిసి సంస్థ ప్రతినిధి అరవింద్ జె మేర బాల్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు అనంతరం పలువురు మాట్లాడుతూ ఈ యంత్రం యొక్క ఉపయోగాలను వివరించారు సుమారు 500 మీటర్ల పరిసరాల్లో గల దోమల ను ఈ యంత్రం ఆకర్షించి కుఃటుందని వాటి లోని రకాలు వాటి ద్వారా వ్యాపించే వ్యాధులు తదితర అంశాలను ఇంటర్నెట్ ద్వారా తెలియజేస్తుందని అన్నారు అనంతరం వాటి నివారణకు తగు చర్యలను చేపట్టి నియంత్రించటానికి ఎంతగానో ఈ యంత్రం సహకరిస్తుంది అన్నారు యానం నియోజకవర్గానికి 85 యంత్రాలు అవసరమని ట్రయల్ బెస్లలో పది యంత్రాలను మాత్రమే మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని వీటి యొక్క పనితీరును బట్టి మిగిలిన 75 యంత్రాలను శీఅస్త్రఀ సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు

## బీమా చెక్కు పంపిణీ

దేవరాపల్లి :- మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన నౌడు కన్నారావు ఇటువల చెట్టు పై నుంచి మరణించడంతో అతని భార్య అమ్మాజీ కి రెండు లక్షలు చెక్కును మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామ నాయుడు మంగళవారం అందజేశారు. స్థానిక మహేశ్వరీ నాయుడు ఇంటి వద్ద జరిగిన టీడీపీ నాయకులు సమావేశంలో ఈ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రావాడ సింహాద్రి నాయుడు, పోతల పాత్రు నాయుడు, వై కరుణాకర్ నాయుడు, గాలి రవికుమార్, బండారు రామారావు, సోమిరెడ్డి గోవింద, సి హెచ్. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జోన్-1 క్రీడలు ఈ నెల 22న ప్రారంభం

దేవరాపల్లి : జోన్-1 క్రీడలు ఈనెల 22, 23, 24, తేదీలలో 6వ జోనల్ మీట్ జరగనున్నట్లు తెనుగుపూడి బాలయోగి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కె.విక్టర్ పాల్ మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంకు చెందిన వ్యాయామ ఉపాధ్యా యుల తో సమావేశం నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ అర్ డి వి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు 12 సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలకు 6వ జోనల్ మీట్ క్రీడలు నిర్వహిస్తామన్నారు.

# 900కె బస్సులపై ప్రయాణికుల అసహనం

భీమునిపట్నం: విశాఖ నుంచి భీమునిపట్నం బీచ్ మీదుగా వచ్చే 900 కె బస్సు పై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం నుంచి భీమిలి ఒక్క సిగ్నల్ లేకుండా వచ్చే ఏకైక బస్సు 900 కె మాత్రమే. కానీ ఆ బస్సు కోసం గంటల తరబడి వెయిట్ చేయవలసి వస్తోందని బస్సు లో ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఒక బస్సుకు మరో బస్సు కు అరగంట వ్యవధి కాగా రోజూ రెండు గంటలు వెయిట్ చేయవలసి వస్తోందని తెలిపారు. టైమింగ్ చూద్దామని చూస్తే టైమింగ్ బోర్డు లేవు, కనీసం మోనటరింగ్ లేదు. పోనీ బస్సులు ఆపుతారా అంటే బస్ స్టాప్ లో ఆపరని అంటున్నారు. రాత్రి అయితే మత్స్యకారులు, మహిళలు ఇంటికి రావడం కూడా నరకమే ననీ ప్రయాణికులు తెలిపారు. బస్సు లేట్ పై నిలదీస్తే సిబ్బంది ప్రయాణీకుల పై తిరుగుబాటు చేస్తూ పోలీస్ కంప్లైంట్ లు ఇస్తామని బెదిరిస్తున్నారని. ఇవి ప్రభుత్వ బస్ లా లేక బ్రిటిష్ బస్ లా అడిగే వాడిని బస్ ఆపి దించేస్తున్నారని, బస్సు గంటల కొద్దీ లేట్ పై పెరిగిన ట్రాఫిక్ తల నొప్పి గా మారింది దానికి తోడు బస్సు లేటు , కార్ లో ప్రయాణమే చిరాకు తెప్పిస్తుంటే, మరి అలసి సొలసిన కార్మికుల పరిస్థితి ఏంటనీ ప్రయాణికులు ప్రస్నించారు. గమ్యానికి చేరుకుని విశ్రాంతి తీసుకొనే సమయం ఎంత ఉంటుందని . మల్లీ పొద్దునే లేచి వెళ్ళా లంటే ఆలస్యం అవుతుందని. దీనిపై విసుగు చెంది సోమవారం రాత్రి బస్సు నెంబర్ ఇూ31గ 0 171ను గంటస్తంభం దగ్గర ఆపి రాత్రి సుమారు పది గంటల సమయం లో ప్రయాణికులు నిరాసన చేశారు. దీనిపై ప్రయాణికుల సంతకాల సేకరణ చేసి డిపో మేనేజర్ కు ఇవ్వనున్నట్లు ప్రయాణికులు తెలిపారు.

# స్వచ్ఛ సర్వే శిక్షణ-2020 లోబాగంగా పారిశుధ్యంపై ర్యాలీ

భీమునిపట్నం: భీమిలి జోన్ పరిధి వార్డ్ నెంబర్ ఒకటి బంగ్లా మెట్ట , మరియు చిట్టివలస జ్యూట్ మిల్ క్వార్టర్ లో స్వచ్ఛ సర్వే శిక్షణ-2020 లోబాగంగా పారిశుధ్యం పై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో పారిశుద్య నిర్వహణలో చెత్తలను తడి పొడి చెత్తలగా విభజించి పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని జోనల్ కమిషనర్ సి హెచ్.విజయబాబు తెలియజేసారు.అలాగే చెత్తలు ఎక్కడ బడితే అక్కడ వేయకోడదని అలా వేస్తె పబ్లిక్ హెల్త్ అక్ట్-2016 ప్రకారం చర్యలు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.ప్రజల బాగస్వామ్యంతో స్వచ్ఛ సర్వే క్షణ-2020 లో జివిఎంసి మెరుగైన ర్యాంక్ సాధించాలని ,బహిరంగా మల మూత్ర విసర్జన నిషేదించారని అలా చేసిన వారినుండి అపరాద రుసుము చెల్లించాలని హెచ్చరించారు.అదే విధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించి నందున హోటల్స్ వాణిజ్య సముదాయాలు,మార్కెట్ లో జ్యూస్ దుఖాణాలలోను, చేపల సము దయాలలో వీటిని నిషేధించినందున వాటిని ఎవరూ వాడకూడదని హెచ్చరించారు.అలాగే భీమిలి బీచ్ లోఉన్న తోపుడు బల్లలను వాటి ప్రదేశం నుండి ఎదురుగా మార్చారు.స్థానిక శాసన సభ్యులు మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వీటిని తరలించారు.భీమిలి బీచ్ రోజరోజుకి అబివృద్ది చెందడంతో పాటు పర్యాటకులకు ఆకర్షిస్తోందని జోనల్ కమిషనర్ తెలిపారు.

# అన్నదాతల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడానికే రైతు భరోసా



**మొదటి పేజీ తరువాయి**

జగన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా పథకం లబ్దిదారులకు చెక్కులను సీఎం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. తాను మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావిస్తానని.. ఇచ్చిన హామీకి మరిన్ని మెరుగులు దిద్ది అమలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రతీ మండలంలో కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నాన్న గారి స్ఫూర్తితో రానున్న రోజుల్లో గొప్ప మార్పులు తీసుకొస్తానని అన్నారు. రైతు భరోసా కార్యక్రమంలో వైఎస్ జగన్ చేసిన ప్రసంగం ఆయన మాటల్లోనే..

**నా పాదయాత్రలో రైతుల కష్టాలను చూశా..**

జలాశయాలు నిండుగా ఉండటం, నాట్లు బాగే పడే పరిస్థితి రావడం అదృష్టం. నాన్న గారి హయాం తర్వాత సోమశిలలో పూర్తిస్థాయి నీటి మట్టం ఉందని రైతులు అంటున్నారు. దేవుడు నిండు మనసుతో రైతులను ఆశీర్వదించాడు. ప్రభుత్వం రైతులను గుండెల్లో పెట్టుకుంది. నా పాదయాత్రలో రైతుల కష్టాలను చూశాను. సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు లేక రైతులు పడ్డ ఇబ్బందులను నా కళ్లారా చూశాను. బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ అరకొరగా ఇచ్చిన పరిస్థితులను నెలకొనడం పరిశీలించాను. బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించుకోలేక వేలం వేసుకున్న పరిస్థితులు నన్ను బాధించాయి. గత ఐదేళ్లలో లక్షల రైతుల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు చూశాం.

***రూ. 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి..***

ఇప్పటికే 60 శాతం ఫీడర్లలో రైతులకు పగటి పూట 9 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నాం. మరో 40 శాతం ఫీడర్లలో వచ్చే జులై నాటికి పగటి పూట కరెంట్ అందిస్తాం. రూ. 2,164 కోట్లతో రైతు భీమాను ప్రభుత్వమే భరిస్తుంది. రూ. 3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం. యూరియా కొరత లేకుండా చేశాం. రూ. 2,000 కోట్లతో విపత్తుల నివారణ నిధిని ఏర్పాటు చేశాం. చిరుధాన్యాలను ప్రోత్సహించేందుకు మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ. 1.50కే కరెంట్ ఇచ్చి ఆదుకుంటున్నాం. ప్రమాదవశాత్తు రైతు చనిపోతే రూ. 7 లక్షల పరిహారం అందిస్తాం. ఆవులు, గేదెలు మరణిస్తే రూ. 15, 000-30,000 వేల పరిహారం ఇస్తాం. గొర్రెలు, మేకలు చనిపోతే రూ. 6 వేలు ఇస్తాం. ప్రతి మండలంలోనూ కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తాం.

***నవంబర్ 15 వరుకు దరఖాస్తు చేసుకోవచ్చు..***

రైతు భరోసా కింద ప్రతి రైతుకు సొమ్మును అందజేస్తున్నాం. మిగిలిన 14 లక్షల మంది రైతులకు కూడా ప్రతి వారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అప్‌డేట్ చేస్తూ రైతు భరోసా సొమ్మును చెల్లిస్తాం. ఎవరైనా మిగిలి ఉంటే నవంబర్ 15వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎమ్మార్వో కార్యాలయాల్లో కూడా జాబితాను అందుబాటులో ఉంచుతాం. మిగిలిన వారు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి గురువారం పేమెంట్ అప్‌డేట్ అవుతుంది. నా తపన, నా తాపత్రయం ప్రతి రైతుకు మంచి జరగాలన్నదే. మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఎవరికైనా డబ్బులు రాకపోతే కంగారు పడాల్సిన అవసరం లేదు. జాబితా చూసుకోండి. అర్హతలు కూడా అందుబాటులో ఉంచుతాం. వెంటనే నమోదు చేసుకోండి. నేరుగా మీ ఖాతాలోనే డబ్బు వచ్చి పడుతుందని ప్రతి రైతుకు చెబుతు.. రైతు భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాను. నెల్లూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రతీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నాఅంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రసంగించారు.



# టిడిపి ఆధ్వర్యంలో అబ్దుల్ కలామ్ 88వ జయంతి



భీమునిపట్నం: మాజీ రాష్ట్రపతి, ప్రఖ్యాత శాస్త్రవేత్త డా. ఎ. పి.జె. అబ్దుల్ కలామ్ 88వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆద్వర్యంలో స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం లో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని, ఎన్నోవిధాలుగా ఈ దేశానికి సేవలందించారని. 2002 నుండి 2007 వరకు భారత 11వ రాష్ట్రపతి గా పనిచేశారని చెప్పారు. కలలు కనమని, వాటిని సాకారం చేసుకోమని యువతను ప్రేరేపించి, వారికి దారి చూపిన దర్శకుడిగా అబ్దుల్ కలామ్ కలకాలం గుర్తుంటారని అన్నారు. ఆయన నిత్య చైతన్య స్ఫూర్తని, ఆయన ప్రతీ పనిలో, ప్రతీ ఆలోచనలో సామాజిక ప్రయోజనం ఉంటాదని, రాష్ట్రపతి పదవిలాంటి అత్యున్నత పదవి పొందిన ఎప్పుడూ ఒదిగి ఉండేవారని, ఖాళీ సమయంలో నిత్యం విద్యార్థులకు పాఠాలు చెప్పడానికే ఇష్టపడేవారని, అందుకే రాష్ట్రపతి పదవిలో కంటే శాస్త్రవేత్తగా ఉండటంలోనే ఎక్కువ ఆనందం పొందేవారని చెప్పారు . ఇప్పుడున్న యువతకు అబ్దుల్ కలామ్ ఒక రోల్ మోడల్ అని ఆదర్శ ప్రాయుడని , అందుకే ప్రతీ ఒక్కరూ అబ్దుల్ కలామ్ అడుగు జాడల్లో నడవాలని గంటా నూకరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న, కనకల అప్పలనాయుడు, ఊళ్ళ దుర్గారావు, గూడుపు రాజు, కె.ఎస్.ఆర్.కృష్ణారావు, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి



భీమునిపట్నం: ఏ. పి. జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా. వై.యస్. ఆర్.సి. పి.యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం ఆద్వర్యంలో జూనియర్ కాలేజ్ ఆవరణ లో ఉన్న కలాం విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు భింగి.హరి కిరణ్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్. ప్రభాకర్ నాయుడు, విద్యార్థి విభాగం భీమిలి అధ్యక్షులు కొయ్య.రామక్రిష్ణ, గణేష్, కుమార్, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు. అలాగే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. ఉమారాణి కాలేజ్ ఆవరణ లో ఉన్న కలాం విగ్రహానికి నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవిత విశేషాలను విద్యార్దులకు వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల విద్యార్దులు అద్యాపకులు బి.వి. శ్రీనివాసరావు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అదికారులు పి.వేణుగోపాల్, కె.ప్రసాదరావులు పాల్గొన్నారు.

# గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే పురస్కరించుకొని ర్యాలీ



భీమునిపట్నం: స్థానిక ఎం.హెచ్.స్కూల్ లో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా పాటసాల స్థాయి లో విద్యార్థుల సృజనాత్మక ఆలోచన అశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అదేవిదంగాడ్రాయింగ్,క్విజ్ పోటీలు నిర్వహించారు.అదేవిదంగా గ్లోబిల్ హేండ్ వాషింగ్ డే పురస్కరించు కొని చేతులు పరి సుబ్రత చేసే విదానం ను దాని ఆవశ్యకత స్కూల్ ప్రదానోపాద్యాలు సింహాచలం అవగాహన కలిపించా .ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులు గ్లోబిల్ హేండ్ వాషింగ్ డే పురస్కరించుకొని భీమిలి పుర వీదులలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో పాఠశాల ఉపాద్యాయులు నజూమా సుల్తానా, అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.అలాగే రాయిప్పాలెం జివిఎంసి ప్రాదమిక పాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

# ఆదిత్య పీజీ క్యాంపస్‌లో డా॥ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు


విశాఖపట్నం: ఆదిత్య పీజీ క్యాంపస్‌లో జరిగిన డా॥ అబ్దుల్ కలాం జయంతి వేడుకలలో ముఖ్య అతిధులుగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ శ్రీ బి.ఇ.వి.యల్. నాయుడు, ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రిన్సిపాల్ శ్రీమతి డి.బ్యూలాగారు, మేనెజ్‌మెంట్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ యస్. సుమ మరియు వైస్‌ప్రిన్సిపాల్ జీ. సత్యగారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో బి.ఇ.వి.యల్.నాయుడు మాట్లాడుతూ డా॥ అబ్దుల్ కలాం 1931 అక్టోబరు 15, తమిళనాడులో రామేశ్వరంలో జన్మించారని, విద్యార్థులకు గొప్ప ప్రేరణ అందించినందుకు ఐక్యరాజ్యసమితి కలాం జన్మదినాన్ని అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సంగా పేర్కొందని చెప్పినారు.

స్విట్జర్లాండ్ దేశం అయితే కలాం తమ దేశం సందర్శించిన రోజు మే 26న సైన్సుడే ప్రకటించుకున్నారని చెప్పారు. గొప్ప విద్యార్థి ప్రేరణ నేతగా, శాస్త్రీయ సలహాదారునిగా, డిఆర్‌డివో కార్యదర్శిగా, భారతదేశ 11 వ రాష్ట్రపతిగా సేవలు అందించారని మనస్ఫూర్తిగా పనిచేయని వారు జీవితంలో విజయం సాధించలేరని చెప్పారని చెప్పినారు. 2015 జూలై, 27న మరణించారని చెప్పినారు.

అనంతరం కంప్యూటర్ సైన్స్ ప్రిన్సిపాల్ డి.బ్యూలా మాట్లాడుతూ డా॥ కలాం ప్రపంచ దేశాలలో 40 ప్రఖ్యాత వర్శిటీల నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారని పద్మభూషణ్ (1981), పద్మవిభూషణ్ (1990), భారతరత్న (1997), ఇందిరాగాంధీ సమైక్యతా అవార్డు (1997), వీరసావర్కర్ అవార్డు (1998) అందుకున్న గొప్ప విద్యావేత్తని అన్నారు.

శాస్త్రపరిజ్ఞానానికి, యువతలో ఉత్తేజాన్ని నింపే వింగ్స్ ఆఫ్ ఫైర్, ఇండియా 2020, టార్గెట్ 3 బిలియన్స్, మై జర్నీ, ఇన్‌స్పైరింగ్ థాట్స్ వంటి రచనలు ఎన్నో చేసినారని చెప్పినారు.



రావులపాలెం: భారతదేశ ప్రతిష్ఠను దేశ నలుమూలల ఇనుమడింపజేసి, ప్రపంచ దేశాల్లో తనదైన శైలిలో పేరు తెచ్చుకొని, రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎబిజె అబ్దుల్ కలామ్ అని సత్యసాయి సంస్థల కన్వీనర్ కొవ్వూరి వివేకానంద రెడ్డి అన్నారు. మంగళవారం భారత రత్న ఎబిజె అబ్దుల్ కలామ్ జయంతిని పురస్కరించుకొని రావులపాలెం సత్యసాయి విద్యా సంస్థలో కలామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కార్యక్రమంలో కలామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య

## దేశానికి అబ్దుల్ కలామ్ ఆదర్శప్రాయుడు

అతిధులుగా సత్యసాయి సంస్థల సమన్వయ కర్త కొవ్వూరి వివేకానందరెడ్డి, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు మేడపాటి సత్యవీర్ పాల్గొని కలామ్ జీవిత విశేషాలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అబ్దుల్ కలామ్‌లా సాధారణ స్థితి నుండి అసాధారణ స్థితికి క్రమశిక్షణతో, పట్టుదలతో చేరుకోవాలని, కలామ్ జీవితంలో కొన్ని సంఘటనలు వృత్తాంతముగా తెలిపారు. మరో ముఖ్య అతిధి మన్యం పర్వత వర్ధనరావు మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలామ్ అని, తన జీవితకాలం విద్యార్థులకు పాటాలు చెప్పడంతోనే తృప్తి పొందారని, నేటి యువత అబ్దుల్ కలామ్ జీవిత చరిత్రను తప్పక చదివి ఆయన బాటలో నడిచి దేశానికి ఎనలేని ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారం, తెలుగు అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, పాఠశాల బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ. 1,00,000/- విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం గ్రామానికి చెందిన కె.హనుమంతరావు రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఏఈవో ప్రసాద్ కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం డిశంబరు 11వ తేదీన అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఏఈవో ప్రసాద్ అభినందించి శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.

## జిల్లా పరిషత్ స్కూల్ నందు ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే మరియు కంటి వెలుగు కార్యక్రమం



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు మంగళవారం ఘనంగాగ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది.అదేవిధంగా వైయస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో విద్యార్థులకు వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించి కంటికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రవి మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాలో పెరువియన్ ఉత్పత్తులకు డిమాండ్

విశాఖపట్నం: ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న లాటిన్ అమెరికన్ దేశాలలో ఒకటైన పెరూ, విస్తృత శ్రేణి ఉత్పత్తుల ఎగుమతులను ఇండియాలో విస్తరించడానికి సిద్ధంగా ఉంది. ఇది పెరుగుతున్న పెరువియన్ ఎగుమతులకు విస్తృత యూరోపియన్‌కు అనుగుణంగా ఉంటుంది. పెరూ తాజా ఎగుమతుల్లో అగ్ర ప్రాధాన్యతలో భారతదేశం ఉంది. పెరూ నుంచి భారతదేశానికి దిగుమతి చేసుకునే ముఖ్యమైన వస్తువులలో రాగి, బంగారం, కాల్షియం యొక్క ఫాస్ఫేట్లు, జింక్, లీడ్ మినరల్స్, ఫిష్ పిండి, సింథటిక్ కేబుల్స్, ఫ్రెష్ గ్రేప్స్, కోకో బీన్స్ ఉన్నాయి. పెరూ ప్రపంచంలోని టాప్ టెన్ ఆహార సరఫరాదారులలో ఒకటి. వ్యవసాయ రంగం నుంచి ఎగుమతులను పెంచడానికి సూపర్ ఫుడ్స్ పెరూ అనే కొత్త వర్గాన్ని గుర్తించింది.ఇందులో ఆస్పరాగస్, పాషన్ ఫ్రూట్, పర్పుల్ కార్న్, క్వినోవా, కోకో ఉన్నాయి. అల్పాకా ఫైబర్ ప్రీమియం గార్మెంట్స్ ఉత్పత్తి చేయడానికి టెక్స్‌టైల్ రంగాన్ని అగ్రశ్రేణి నాణ్యతతో నడిపిస్తుంది. పెరువియన్ ఎక్స్‌పోర్ట్స్ అండ్ టూరిజం బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ లూయిస్ టోర్రెస్ మాట్లాడుతూ కొత్త మార్కెట్లకు ఎగుమతులను ప్రోత్సహించడానికి మా ప్రయత్నాలను ముమ్మరం చేశామ్నారు. దీని కోసం బలమైన ప్రణాళికను అమలు చేస్తున్నామ్ని తెలిపారు. పెరూ, భారతదేశం మధ్య సంబంధం బలంగా కొనసాగుతుంద్నారు. పెరువియన్ కంపెనీలు వాణిజ్యానికి ఈ దేశం ఆసియాలో కీలక మార్కెట్ అవుతుంద్నారు. పెరువియన్ కంపెనీల ఎగుమతుల కోసం చేసే ప్రయత్నాలను కేంద్రీకరించడానికి భారతదేశం సరైన మార్కెట్ అన్నారు. పెరువియన్ ఎగుమతిదారులు ఆసియా దేశాలలో వ్యూహాత్మక వ్యాపారం తీవ్రమైన కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రణాళికలు వేస్తున్నామ్ని పేర్కొన్నారు. మా వాణిజ్య ఉత్పత్తులు,సేవలతో పాటు మార్కెట్లలో కూడా అభివృద్ధి చెందిన్టు తెలిపారు. నవంబర్ 3, 4 తేదీల్లో ఎక్స్‌పో పెరూ దుబాయ్ 2019 జరుగుతుందని తెలిపారు.

# సురక్షితమైన ప్రదేశాల్లోనే బాలికలు జీవనం సాగించాలి

విశాఖపట్నం, సురక్షితమైన ప్రదేశాల్లోనే బాలికలు జీవనం సాగించాలని మ్యాజిక్ బస్ గ్లోబల్ సీఈవో జయంత్ రాస్తోగి తెలిపారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరిలోవ తోటగరువు, ఎండాడ, గాజువాకలోకి లంకెలపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బాలికలతో వర్క్‌షాపు నిర్వహించారు. బాలికలకు భద్రత, అభద్రత ప్రదేశాలపై అవగాహన కల్పించారు. కమ్యూనిటీ లీడర్స్‌తో కలిసి ఆయా ప్రాంతాల్లో కమ్యూనిటీ వాక్ చేశారు. పబ్లిక్ ప్రదేశాల్లో ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఈ వర్క్‌షాపులో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అత్యంత ప్రమాదకరమైన ప్రదేశాల్లో భారతదేశం ఒకటని థామ్సన్ రాయిటర్స్ ఫౌండేషన్ ఇటీవల నిర్వహించిన సర్వేలో వెల్లడైందన్నారు. బాలికలకు, మహిళలకు భద్రతకు ముప్పు వచ్చినప్పుడు.. అది వారి ఎదుగుదలపై ప్రభావం చూపిస్తోందని తెలిపారు. బాలికలు, యువతులకు అవసరమైన భద్రతను కల్పించడం, ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేయించడమే మా లక్ష్యమన్నారు.



# స్థంభాద్రి నరసింహుడి సన్నిధిలో శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగుతున్న హిందూ ధర్మ ప్రచారయాత్ర
- స్థంభాద్రి, వైరా అయ్యప్పస్వామి ఆలయాలను దర్శించుకున్న శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి
- గాయత్రి రవి ఇంట్లో శ్రీ రాజశ్యామలదేవికి పీఠపూజలు
- ప్రముఖుల ఇండ్లలో పాదపూజలు, భక్తులకు అనుగ్రహభాషణం





ఖమ్మం: హిందూ ధర్మ ప్రచారయాత్రలో భాగంగా విశాఖ శారదాపీఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. మంగళవారం నాటియాత్రలో భాగంగా శ్రీ స్వాత్మానందేంద్ర ఖమ్మం నగరం, గాంధీచౌక్‌లోని విజయగణపతి దేవస్థానం, స్థంభాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వామివారు భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. సాక్షాత్తు స్థంభం నుంచి చీల్చుకుని వచ్చి దుష్ట సంహారం చేసిన శ్రీ లక్ష్మీ నరసింహుడు ఖమ్మంలో కొలువై ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టం అన్నారు. తదనంతరం వైరాలోని అయ్యప్పస్వామి గుడిని దర్శించుకుని పూజలు చేశారు. స్వామివారికి ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అలాగే నగరంలోని పలువురు ప్రముఖుల ఆహ్వానం మేరకు స్వామివారు స్వయంగా వారి ఇండ్లను సందర్శించి పాదపూజల కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారికి భక్తులు నీళ్ల ఆరబోస్తూ, పూలు జల్లుతూ తమ ఇండ్లకు ఆహ్వానించారు. పండ్లు, ఫలహారాలు సమర్పించి పాదపూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారు భక్తులను ఆశీర్వదించి హిందూ ధర్మ గొప్పతనాన్ని వివరించారు. మంగళవారం సాయంత్రం గాయత్రి రవి నివాసంలో స్వామిజీ స్వయంగా శ్రీ రాజశ్యామల అమ్మవారికి పీఠపూజలు జరిపారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి అనుగ్రహభాషణం చేశారు. గాయత్రి రవి ఇంట్లో పలువురు ప్రముఖులు శ్రీ స్వాత్మానందేంద్రను దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు రోజుల పాటు స్వామి వారి హిందూ ధర్మ ప్రచారయాత్ర సాగుతుంది. ఈ నాలుగు రోజుల పాటు గాయత్రి రవి నివాసంలో శ్రీ రాజశ్యామల దేవికి పీఠపూజలు జరుగుతాయి. యాత్రలో భాగంగా జిల్లాలోని పలు దేవాలయాలను స్వామిజీ దర్శించుకుంటారు. స్వామి వారి యాత్రతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది.



ఈ కార్యక్రమాల్లో స్వామివారి ధర్మ ప్రచారయాత్ర సమన్వయకర్త, దరువు యండీ సీహెచ్ కరణ్ రెడ్డి, ఇనుగుర్తి వెంకటేశ్వర్లు, గోలి అనూప్, రెసొనెన్స్ శ్రీధర్, బిక్కసాని జస్వంత్, గీతా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యానాం సమస్యలు పరిష్కరిస్తే స్వాగతిస్తా... లేకపోతే నిరసన తెలుపుతా : మంత్రి మల్లాడి

యానాం : కేంద్ర ప్రాంతమైన యానాం నియోజవర్గంలో ప్రజాసమస్యలు పరిష్కరించకుండా యానాం పర్యటనకు గవర్నర్ కిరణ్ బేడీ వస్తే సామూహిక నిరసన తెలియజేస్తామని పుదుచ్చేరి అరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. స్థానిక బెజవాడ గార్డెన్ లో గల అగ్నికుల క్షత్రియ సంక్షేమ సేవ సంఘం వారి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుదుచ్చేరిగవర్నర్ గా వచ్చిన కిరణ్ బేడి పుదుచ్చేరిలోని నాలుగు ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకున్నారు అని అన్నారు. వచ్చిన మూడేళ్ల కాలంలో ఏ విధమైన ప్రత్యేక నిధులు కేంద్రం నుంచి రాకుండా తాము తీసుకువచ్చిన పథకాలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు అన్నారు. ముఖ్యంగా యానాంకు సంబంధించి తొలి పర్యటనకు వచ్చిన గవర్నర్ కు 25 సంవత్సరాల పై వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వాటిలో నేటికి ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేద్దనారు. యానాం ప్రజలకు సంబంధించిన సమస్యలు లతో కూడిన వినతిపత్రం సమర్పించాను అన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించి యానాం వస్తే అపూర్వ స్వాగతం పలకడానికి తాను తన ప్రజలు ముందుంటారు అన్నారు. సమస్యలు పరిష్కరించకుండా ఇప్పటికి కాలయాపన చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా యానాం ప్రజా సమస్యలను పరిష్కరించి పర్యటనకు వస్తే మంచిదన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా యానాం ప్రాంత అభివృద్ధి కి సంబంధించిన అనుమతులు అడ్డుకోవడం సరికాదన్నారు. శాంతి యూతంగా తమ నిరసనలు తెలియజేస్తామన్నారు . ఈ సమావేశంలో గిడ్ల చంద్ర రావు ,పెండెం సూర్య ప్రకాష్ , చింతా వెంకటేశ్లు ,సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్లాడి సత్తిబాబు ,ముత్యాల ప్రసాద్ ,చీకట్ల సత్యనారాయణ, నాగాభట్ల బుజ్జి పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిరిండియా సర్వీసుల పునరుద్ధరిస్తాం : సంస్థ చైర్మన్ అశ్వనీ లోహానీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రద్దు చేసిన ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను పునరుద్ధరిస్తామని సంస్థ చైర్మన్ అశ్వనీ లోహానీ పేర్కొన్నారు. సర్వీసుల పునరుద్ధరణతో పాటుగా విజయవాడ-తిరుపతి-వైజాగ్, విజయవాడ-షిర్డీ, విజయవాడ-బెంగుళూరు రూట్లలో కొత్తగా విమాన సర్వీసులు ప్రారంభించే ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం ఢిల్లీ-విజయవాడ మధ్య వారానికి మూడుసార్లు నడుపుతున్న ఎయిర్ ఇండియా విమాన సర్వీసును అక్టోబర్ 27 నుంచి ఢిల్లీ-విజయవాడ-తిరుపతి-విజయవాడ-ఢిల్లీ సర్వీసుగా నడపనున్నట్లు తెలియచేశారు.

ఈ మేరకు వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డికి రాసిన లేఖలో ఈ అంశాలను పేర్కొన్నారు. కాగా గత జూలైలో ఆంధ్రప్రదేశ్‌లోని అనేక రూట్లలో ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో విమాన ప్రయాణీకులను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎయిర్ ఇండియా చైర్మన్ లోహానీతో విజయసాయిరెడ్డి భేటీ అయ్యారు. రద్దు చేసిన విమాన సర్వీసులను సత్వరమే పునరుద్ధరించడంతో పాటు వైజాగ్-విజయవాడ-బెంగుళూరు, వైజాగ్-విజయవాడ-తిరుపతి మధ్య రోజూ విమాన సర్వీసులను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా విజయవాడ, వైజాగ్, తిరుపతి, విజయవాడ-షిర్డీ, విజయవాడ-బెంగుళూరు మధ్య కొత్త విమాన సర్వీసులను ప్రారంభించాలని కూడా కోరుతూ ఆయనకు లేఖ రాశారు. ఈ లేఖపై సానుకూలంగా స్పందిస్తూ లోహానీ మంగళవారం విజయసాయిరెడ్డికి ప్రత్యుత్తరమిచ్చారు. కాగా ఎయిర్ ఇండియా నిర్ణయం పట్ల విజయసాయిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎయిర్ ఇండియా చైర్మన్ అశ్వనీ లోహానీకి ధన్యవాదాలు తెలియజేశారు.






## పఠాన్‌కోట్‌లో త్వరలో ఎన్ఎస్‌జీ కేంద్రం

న్యూఢిల్లీ : దేశ భద్రతకు అత్యంత కీలకమైన పఠాన్‌కోట్‌లో జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్ర హోం శాఖ దీనికి సంబంధించిన ఏర్పాట్లను చురుగ్గా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలు వేగంగా నిర్వహించేందుకు ఇక్కడ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా అవసరమని ప్రభుత్వం నిర్ణయిం చింది. కేంద్ర హోం శాఖ వర్గాల సమాచారం ప్రకారం పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో ఎన్ఎస్‌జీ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తారు. ఎన్ఎస్‌జీలోని స్పెషల్ యాక్షన్ గ్రూప్ (ఎస్ఏజీ) కమాండోలను ఇక్కడ నియమిస్తారు. దాదాపు 500 మంది కమాండోలు నిరంతరం సర్వసన్నద్ధంగా ఉంటారు. పఠాన్‌కోట్‌లో భారత వాయు సేన (ఐఏఎఫ్) ప్రధాన స్థావరం ఉంది. దీనికి సమీపంలోనే చాలా రక్షణ సంబంధిత సంస్థలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ భారీగా ఉగ్రవాదులను పంపించేందుకు ప్రయత్నిస్తోంది. పంజాబ్‌లో పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా పాకిస్తాన్ కుట్రలు పన్నుతున్నట్లు హోం శాఖ వర్గాలు పసిగట్టాయి.

# అర్హత ఉన్న ప్రతి రైతుకు భరోసా కల్పిస్తాం

- సంక్రాంతిలోగా ప్రతి రైతు ఖాతాకు 13,500 జమ

- చోడవరంలో రైతు భరోసా ప్రారంభోత్సవం సభలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



చోడవరం: జిల్లాలో 2 లక్షల 77వేల 651 రైతు కుటుంబాలకు రూ.222.41 కోట్లను రైతు భరోసా క్రింద ఇస్తున్నట్లు పర్యాటక క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం చోడవరంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా సభను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మాడుగుల, చోడవరం నియోజకవర్గాలలో ఎస్సి జడ్ ఏర్పాటు చేసి వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో రైతుల కష్టాలను స్వయంగా చూసి నందున రైతు భరోసా గా రూ.13500 లను అందిస్తున్నారు అన్నారు. ఈ సొమ్ము మొత్తం సంక్రాంతి నాటికి అందరికీ పూర్తిగా వారి ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. రైతులందరికీ గిట్టుబాటు ధర ను కల్పించారని, ఆత్మహత్య చేసుకున్న రైతులకు పరిహారం ఏడు లక్షలకు పెంచారని, నియోజకవర్గానికి ఒక రిగ్గును మంజూరు చేసి అడిగిన వారందరికీ బోరు వేస్తున్నారని చెప్పారు. రూ.175 కోట్ల నష్టం తో ఉన్న గోవాడ చక్కెర కర్మాగారానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని చెప్పారు. కళ్యాణపు లోవ అభివృద్ధికి రూ. 25 లక్షలు, కొండసంత, కొమరవోలు రిజర్వాయర్లు పూర్తి చేస్తామని చెప్పారు.

జాయింట్ కలెక్టర్ ఎల్ శివ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హతగల ప్రతి రైతుకి రైతు భరోసా అందుతుందన్నారు. సగం మందికి మాత్రమే భరోసా అందుతుందని చెప్పడం నిజం కాదని, నిన్నటి రోజు కి అన్ని అర్హతలు కలిగి, ప్రజాసాధికారిక సర్వే, వెబ్ ల్యాండ్ లలో భూమి, ఖాతా, లబ్ధిదారుడు రిజిస్టరై ఉన్నవారికి ఈ రోజు ఖాతాలో సొమ్ము జమ అవుతుంది అన్నారు. మిగిలినవారికి లోపాలను సరిదిద్దిన తరువాత భరోసా సొమ్ము పూర్తిగా జమ అవుతుందని వివరించారు. సర్వేలో, రికార్డులలో నమోదు కావడం లో ఉన్న లోపాలను సరిదిద్దేందుకే కొంత గడువు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన వారికి వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో మాత్రమే సాగు దారులకు రైతు భరోసా ఇస్తున్నట్లు వెల్లడించారు. మొదటిసారిగా లబ్ధి పొందుతున్న వారికి 7500, పాత వారికి 11500, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా వారికి 9500 మొదట ఖాతాలో నమోదు కాబడతాయని, తరువాత మిగిలిన సొమ్ము జమ చేయబడుతుందని చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమాజంలోని అన్ని వర్గాల వారికి మేలు చేసే విధంగా నవరత్నాలను ప్రకటించడమే కాకుండా రికార్డు సమయంలో వాటిని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇచ్చిన హామీల లో 95% నాలుగు నెలల్లోనే పూర్తి చేశారని, ఎవరూ ఎక్కడా ఊహించనంతగా నాలుగు లక్షల ఉద్యోగాలను కల్పించారని, అనుభవం కంటే మనసుంటే మనుషులకు ఏమైనా చేయొచ్చని జగన్మోహన్ రెడ్డి నిరూపించారు అన్నారు. వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ పేదవాడి గుండె చప్పుడు తెలిసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పార్లమెంటు సభ్యురాలు డా బీవీ సత్యవతి. మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు కృషి చేయాలన్నారు.

ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని మండలానికి ఒక శీతల గిడ్డంగి ఏర్పాటు చేయాలని కోరారు. రైతు భరోసా పొందిన రావికమతం మండలం కళ్యాణ లోవ గ్రామ గిరిజన రైతు వంజరి గంగరాజు, చోడవరం మండలం లక్ష్మీపురం రైతు భూతనాథం రామారావు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

తరువాత మంత్రి రైతు భరోసా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రతిష్ట మాజీ మంత్రి దాడి వీరభద్రరావు పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మంత్రి రాజశేఖర్ వ్యవసాయ శాఖ జె.డి. మల్లికార్జున రావు, ఆర్డి వో సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com